జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | శనివారం 7 మార్చి 2026 | సంపుటి : 01 | సంచిక : 44 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ప్రపంచం దృష్టిని
# ఆకర్షించే వేదిక



- రేపు ఢిల్లీలో 110 దేశాల ప్రతినిధులతో సదస్సు...
- ఏపీ బ్రాండ్ ఇమేజ్‌పై సీఎం చంద్రబాబు ప్రజెంటేషన్
- ఢిల్లీలో రైసినా డైలాగ్ 2026 సదస్సు
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు
- సాంకేతికత వినియోగం మరియు సుపరిపాలనపై కీలక ఉపన్యాసం చేయనున్న ముఖ్యమంత్రి
- సదస్సుకు హాజరుకానున్న 110 దేశాలకు చెందిన 2,700 మంది అంతర్జాతీయ ప్రతినిధులు
- రియల్ టైమ్ గవర్నెన్స్ సహా ఏపీ మోడల్‌ను ప్రపంచానికి వివరించనున్న చంద్రబాబు

**అమరావతి**

ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ కీర్తిని మరోసారి చాటేందుకు, రాష్ట్రంలో అమలు చేస్తున్న వినూత్న పాలనా విధానాలను అంతర్జాతీయ సమాజానికి వివరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధమయ్యారు. దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరగనున్న అత్యంత ప్రతిష్టాత్మక 'రైసినా డైలాగ్ 2026' సదస్సుకు ఆయన శనివారం హాజరుకానున్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ, అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సులో సీఎం పాల్గొని, 'సాంకేతికత - సుపరిపాలన', భవిష్యత్ సవాళ్లు అనే అంశాలపై కీలక ఉపన్యాసం చేయనున్నారు. - మిగతా3లో



### భారత వ్యవసాయ ఉత్పత్తులు ప్రపంచంతో పోటీ పడాలి

- ప్రధాని మోదీ
- వ్యవసాయ ఉత్పత్తుల ప్రమాణాలను, నాణ్యతను, బ్రాండింగ్‌ను ప్రోత్సహించాలి
- భారత వ్యవసాయ ఉత్పత్తులకు ప్రపంచ గుర్తింపు రావాలి
- దేశంలోని వైవిధ్యంతో కూడిన వాతావరణ పరిస్థితులను రైతులు తమకు అనుకూలంగా మార్చుకోవాలి

## ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు
# అస్వస్థత



- చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలింపు
- శాసనమండలిలో మళ్లీ స్వల్ప అస్వస్థత గురైన విపక్ష నేత బొత్స సత్యనారాయణ
- బీపీలో హెచ్చుతగ్గులు
- మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు బొత్స

**అమరావతి**

వైఎస్సార్సీపీ నేత, ఏపీ మండలిలో ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ అస్వస్థత కు గురయ్యారు. బొత్స సత్యనారాయణ ఆరోగ్యం నిలకడగా లేనట్లు తెలుస్తుంది. ఇటీవల తరుచూ ఆయన అస్వస్తకు గురవ్వడమే దానికి నిదర్శనం. వారం రోజుల క్రితం ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. - మిగతా3లో

### దేశ అభివృద్ధికి అంతర్గత భద్రత ఎంతో ముఖ్యం



- దేశానికి మార్చి చివరికల్లా నక్సలిజం నుంచి విముక్తి
- నక్సలిజం నిర్మూలనలో సీఐఎస్ఎఫ్ కీలకపాత్ర పోషించిది
- రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలనుకున్న వారిని భద్రతాదళాలు ఓడించాయి



### బిహార్‌లో తొలి బీజేపీ సర్కార్

- సీఎం, డిప్యూటీ సీఎం పదవులు ఎవరిని వరించొచ్చు?
- బిహార్ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు
- రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా నీతీశ్ నామినేషన్
- సీఎం, డిప్యూటీ సీఎం పదవులు ఎవరిని వరించొచ్చు?

## ఏపీ లిక్కర్ స్కాం కేసులో
# ఈడీ దూకుడు

- రూ.441.63 కోట్ల విలువైన ఆస్తులు అటాచ్
- కెసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుటుంబం, బూనేటి చాణక్య ఆస్తుల జప్తు
- డిస్టిలరీల నుంచి 15 నుంచి 20 శాతం ముడుపులు వసూలు చేశారని ఆరోపణ
- పారదర్శక విధానాన్ని మార్చి మాన్యువల్ విధానంతో అక్రమాలు



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసు దర్యాప్తులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితులుగా ఉన్న కెసిరెడ్డి రాజశేఖర రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, ఇతర నిందితులకు చెందిన రూ.441.63 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేస్తున్నట్లు శుక్రవారం ఈడీ అధికారికంగా ప్రకటించింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద ఈ ఆస్తులను జప్తు చేశారు. ఈడీ తెలిపిన వివరాల ప్రకారం.. జప్తు చేసిన ఆస్తుల్లో కెసిరెడ్డి రాజశేఖర రెడ్డి, బూనేటి చాణక్య, దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి తదితరులకు చెందిన బ్యాంక్ బ్యాలెన్సులు, ఫిక్స్‌డ్ - మిగతా3లో



### చార్‌ధామ్ యాత్ర రిజిస్ట్రేషన్లు ప్రారంభం

- ఏప్రిల్ 19 నుంచి చార్‌ధామ్ యాత్ర తీర్థయాత్ర ప్రారంభం
- దశల వారిగా తెరుచుకోనున్న ఆలయ తలుపులు



### లొంగిపోవడం తప్ప ఇరాన్‌కు మరో మార్గం లేదు

- ఇరాన్ బేషరతుగా లొంగిపోతేనే ఒప్పందం ఉంటుందన్న ట్రంప్
- యుద్ధం ముగిశాక ఇరాన్‌కు మంచి భవిష్యత్తు ఉంటుందని హామీ
- ట్రంప్ సరికొత్త నినాదం.. 'మేక్ ఇరాన్ గ్రేట్ అగైన్'
- హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌకను ముంచేసిన అమెరికా సబ్‌మెరైన్
- యుద్ధం దెబ్బకు 90 డాలర్లకు చేరిన ముడిచమురు ధరలు

## 13 ఏళ్ల లోపు పిల్లలకు
# సోషల్ మీడియా నిషేధం

- కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం
- 90 రోజుల్లోగా చర్యలు చేపడతామన్న సీఎం చంద్రబాబు
- 13 నుంచి 16 ఏళ్ల వయసు వారిపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందని వెల్లడి
- జాతీయ స్థాయిలోనూ పాలసీ తేవాలని కోరిన టీడీపీ



**అమరావతి**

ఏపీలో 13 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాను బ్యాన్ చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో మంత్రి నారా లోకేశ్ దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇప్పుడు తాజాగా సీఎం చంద్రబాబు అసెంబ్లీలో పిల్లలు సోషల్ మీడియా వినియోగించకుండా నిషేధం విధించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తమ రాష్ట్రంలోని 16 ఏళ్లలోపు పిల్లల సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధిస్తున్నట్లు తాజాగా వెల్లడించారు. పిల్లలు మొబైల్ ఫోన్ వ్యసనం బారినపడకుండా అడ్డుకోవడానికే ఈ ముందుజాగ్రత్త - మిగతా3లో

# బీపీ కమిటీ నివేదిక తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు

**విజయవాడ :** ఏపీ పాలిటిక్స్‌లో స్థానిక పోరు ఊరిస్తోంది. న్యూఇయర్ స్టార్టింగ్‌లోనే పంచాయతీ ఎలక్షన్స్ పెడతారని ఊహాగానాలు వినిపించినప్పటికీ..ఇప్పటికీ ఓ క్లారిటీ లేదు. జనగణన అడ్డంకిగా మారిందన్న ప్రచారం ఓవైపు..స్టేట్ ఈసీ రివ్యూస్..లోకల్ బాడీ పోల్స్‌పై సస్పెన్స్‌ను కంటిన్యూ చేస్తున్నాయి. ఏపీలో ప్రస్తుత సర్పంచుల పదవీకాలం ఏప్రిల్ 2న ముగుస్తుంది. మార్చిలో..కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీకాలం అయిపోనుంది. అందుకు తగ్గట్లుగానే స్టేట్ ఎలక్షన్ కమిషన్ అరేంజ్‌మెంట్స్‌ను స్పీడప్ చేసింది. మార్చిలో టెన్త్ ఎగ్జామ్స్ అయిపోయాక వరుసపెట్టి జూన్ లోపు స్థానిక ఎన్నికలను పూర్తి చేయాలనుకుంది ఏపీ సర్కార్. కానీ ఇంతలోనే ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీ అమలు దిశగా అడుగులు వేసింది. ఏక సభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ కమిషన్ రిపోర్ట్ ఇచ్చాక బీసీ కోటా పెంపుపై ఏదో ఒక నిర్ణయం తీసుకున్నాకే..లోకల్ ఫైట్‌పై ముందడుగు వేస్తారన్న టాక్ బయలుదేరింది.మరోవైపు రాష్ట్ర ఎన్నికల కమిషన్..ఎన్నికల ఏర్పాట్లలో బిజీగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఎంత మంది ఓటర్లు ఉన్నారు? ఎంతమంది అనర్హులు ఉన్నారనే వివరాలను సేకరిస్తోంది. ఈ నెల 20 నాటికి ఈ కసరత్తు పూర్తి చేసి..ఓటర్ల జాబితాను ఫైనల్ చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. దీని ప్రకారం..ఏప్రిల్ 2వ తేదీతో ముగియనున్న పంచాయతీలకు గడువు ప్రకారం..ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ రెడీగా ఉన్నట్లే. కానీ పల్లె పోరుపై సర్కారు ఆలోచన మాత్రం వేరేగా ఉందట. ఏప్రిల్ 2నే గ్రామాల స్థాయిలో పంచాయతీలకు గడువు ముగిసిపోనున్నా.. ఈ ఎన్నికలకు బ్రేక్ ఇవ్వాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది.బీసీ రిజర్వేషన్లపై మిశ్రా కమిషన్ అధ్యయనం చేస్తోంది. ఆ రిపోర్ట్ వచ్చిన తర్వాత..ప్రభుత్వం అధ్యయనం చేసి..ఎన్నికలకు వెళ్లనుందని అంటున్నారు. ఈ ప్రాసెస్‌కు కొంత టైమ్ పట్టే అవకాశం ఉంటుంది. ఇక రిజర్వేషన్లపై ఎలాగూ న్యాయపరమైన సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వాటిన్నింటిని సాల్వ్ చేసుకుని..బీసీ కోటాను పెంచే లోకల్ బాడీ ఎన్నికలపై ముందుకెళ్లాలని సర్కార్ భావిస్తోందట.ఇలా స్థానిక పోరుపై ఎప్పటికప్పుడు అప్ డేట్స్ కమింగ్ సూన్ అన్నట్లుగా మారిపోయింది పరిస్థితి. స్టేట్ ఎలక్షన్ కమిషన్ అరేంజ్‌మెంట్స్‌ను స్పీడప్ చేసినా..కూటమి ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలను కాస్త ఆలస్యంగా నిర్వహించే యోచనలోనే ఉందంటున్నారు. ఏప్రిల్‌లోపు ఎన్నికలకు వెళ్తారని ప్రచారం జరుగుతున్న టైమ్‌లోనే ఏపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. లోకల్ బాడీస్‌లో బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచాలని డిసైడ్ అయింది. ఈ క్రమంలో సెన్సేషనల్ డెసిషన్ తీసుకుంది కూటమి ప్రభుత్వం.బీసీ కోటా పెంపు సాధ్యాసాధ్యాలు, న్యాయ సమస్యల అధ్యయనానికి కమిషన్ వేసింది సర్కార్. బీసీలకు రాజకీయంగా మేలు చేసే ఉద్దేశంతో ఏకంగా 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు స్టార్ట్ చేసింది. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కోసం మాజీ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య డెడికేటెడ్ కమిషన్‌ను నియమించింది సర్కార్. ఈ కమిషన్ పూర్తిగా అధ్యయనం చేసి తన నివేదికను ప్రభుత్వానికి ఇస్తుంది. 45 రోజుల్లో నివేదికను ఇవ్వాలని కూడా ఏకసభ్య కమిషన్‌కు కాల పరిమితిని విధించింది సర్కార్. కమిషన్ ఇచ్చే రిపోర్ట్‌ను బేస్ చేసుకుని బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ప్రభుత్వం డెసిషన్ తీసుకోనుంది.బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. బీసీలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకుని ఎన్నికలకు వెళ్తే తమకు ఇంకా అడ్వాంటేజ్ మారుతుందని..బెటర్ రిజల్ట్స్ వస్తాయని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో ఎలాగూ అధికార పార్టీకి అనుకూలంగా ఫలితాలు వస్తుంటాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశం ట్రంప్ కార్డుగా వాడుకునేందుకు ప్లాన్ చేస్తోంది ప్రభుత్వం. అయితే రిజర్వేషన్లు పెంపు హామీకి కూటమి సర్కార్ కట్టుబడి ఉన్నప్పటికీ, సుప్రీంకోర్టు నిబంధనలు అడ్డుగా మారే అవకాశం ఉందన్న టాక్ వినిపిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలతో కలిపి మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని గతంలో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పే..బీసీ రిజర్వేషన్ల పెంపునకు సమస్యలు తెచ్చి పెడుతోంది. ఏపీలో ఇప్పటికే బీసీలకు 24 శాతం రిజర్వేషన్ అమలవుతోంది. దీనిని 34 శాతానికి పెంచితే మొత్తం రిజర్వేషన్లు 60 శాతానికి చేరి సుప్రీంకోర్టు పెట్టిన కోటా దాటిపోనుంది.ఇటీవల తెలంగాణ, మహారాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు పెట్టిన పరిమితిని దాటాలని ప్రయత్నించినా, లీగల్ సమస్యలు వచ్చి కోర్టుల్లోనే ఆగిపోయిన పరిస్థితి. అయితే ఈ సమస్యలన్నింటిని దృష్టిలో పెట్టుకునే బీసీ రిజర్వేషన్ల పెంపునకు ట్రిపుల్ టెస్ట్ ఫార్ములాను ఫాలో అయ్యే ఆలోచనలో ఉందట కూటమి సర్కార్. అందుకే ముందుగా బీసీల వెనుకబాటుతనాన్ని అధ్యయనం చేసేందుకు డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసిందని అంటున్నారు.ఎలాంటి చట్టపరమైన సమస్యలు రాకుండా సూచనలు ఇవ్వాలని ఇప్పటికే డెడికేటెడ్ కమిషన్‌కు సూచించింది ప్రభుత్వం. ఒకవేళ కమిషన్ రిపోర్ట్ బేస్ చేసుకుని జీవోనో ఆర్డినెన్సో జారీ చేస్తే..లీగల్ సమస్యలు వచ్చినా కేంద్రంతో చర్చించి బీసీ కోటా పెంపునకు లైన్ క్లియర్ చేసుకోవాలని భావిస్తున్నారట కూటమి పెద్దలు. ఒకవేళ చట్టపరంగా రిజర్వేషన్ల పెంపునకు సమస్యలు వస్తే..పార్టీపరంగా బీసీలకు అధిక సీట్లు కేటాయించే యోచనలో కూడా ఉన్నారట. ఈ నేపథ్యంలో ఏపీలో పంచాయతీ ఎన్నికలు ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తోంది.



# క్రిస్టియన్ కార్డు ఎవరికి లాభం... ఎవరికి నష్టం

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం 'మతం' చుట్టూ సాగుతున్న రాజకీయం పెను దుమారం రేపుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఒక నిర్దిష్ట మతానికే పరిమితమైన పార్టీగా చిత్రీకరించడంలో తెలుగుదేశం కూటమి వ్యూహాత్మ కంగా అడుగులు వేస్తోందనే చర్చ రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా శాసనమండలి వేదికగా జరిగిన పరిణామాలు, సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులు వైసీపీని తీవ్రమైన ఆత్మరక్షణలో పడేశాయి.ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు అభివృద్ధి, సంక్షేమం నుంచి మతపరమైన అంశాల వైపు మళ్లుతోంది. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి వ్యక్తిగత విశ్వాసాలను ఆసరాగా చేసుకుని, ఆ పార్టీని ఒక క్రిస్టియన్ పార్టీగా ముద్ర వేయడం ద్వారా హిందూ ఓటు బ్యాంకును దూరం చేయాలనేది టీడీపీ పక్కా వ్యూహంగా కనిపిస్తోంది.శాసన మండలిలో మంత్రి అచ్చెన్నాయుడు నేరుగా మండలి చైర్మన్ మోషేన్ రాజు, జగన్మోహన్ రెడ్డిలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి ఆజ్యం పోశాయి. తామంతా హిందువులమని, వారు క్రిస్టియన్లని ఆయన వ్యాఖ్యానించడం సంచలనం సృష్టించింది. దీనిపై మోషేన్ రాజు తాను హిందువునని స్పష్టం చేయడం, అచ్చెన్నాయుడు క్షమాపణలు చెప్పడంతో సభలో ఆ వివాదం ముగిసినట్లు కనిపించినా, అసలు కథ సోషల్ మీడియాలో మొదలైంది.సభలో అచ్చెన్నాయుడు వెనక్కి తగ్గినప్పటికీ, టీడీపీ సోషల్ మీడియా విభాగం మాత్రం మోషేన్ రాజు గతంలో చర్చిల్లో పాల్గొన్న వీడియోలు, ఆయన మతపరమైన నేపథ్యాన్ని సూచించే ఫొటోలను బయటపెట్టింది. "నోటితో హిందువునని చెబుతూ, ఆచరణలో క్రిస్టియానిటీని పాటిస్తున్నారు" అనే అర్థం వచ్చేలా చేస్తున్న ప్రచారం వైసీపీని ఇరకాటంలో పడేసింది. ఈ పరిణామం వల్ల పార్టీ నాయకత్వం సంజాయిషీ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.గత కొన్ని రోజులుగా తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంపై చర్చ జరగాలని వైసీపీ పట్టుబట్టింది. ప్రభుత్వం చర్చకు వెనకాడుతోందని ప్రచారం చేసుకున్న వైసీపీకి, తీరా చర్చ మొదలయ్యాక సీన్ రివర్స్ అయ్యింది. చర్చను తమకు అనుకూలంగా మలుచుకోవడంలో వైసీపీ సభ్యులు విఫలమయ్యారు. కేవలం సాంకేతిక అంశాల మీద కాకుండా, భావోద్వేగ అంశాల మీద ప్రభుత్వం చేసిన దాడిని వారు తిప్పికొట్టలేకపోయారు. వైసీపీ హయాంలోనే అపవిత్రం జరిగిందని, హిందూ ధర్మంపై ఆ పార్టీకి గౌరవం లేదని మంత్రులు చేసిన ఆరోపణలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. జగన్ 'డిక్లరేషన్' అంశాన్ని కూడా దీనికి ముడిపెట్టడంతో, వైసీపీ కేవలం ఒక మతానికే కొమ్ముకాస్తోందనే భావనను కలిగించడంలో టీడీపీ కూటమి సక్సెస్ అయ్యింది.రాజకీయాల్లో ఒకసారి ముద్ర పడితే దాన్ని చెరిపేసుకోవడం చాలా కష్టం. గతంలో బీజేపీపై ఉన్న 'హిందూత్వ' ముద్రను ఆ పార్టీ బలంగా వాడుకోగా, ఇప్పుడు వైసీపీపై పడుతున్న 'క్రిస్టియన్ పార్టీ' ముద్రను టీడీపీ ఎన్నికల అస్త్రంగా మలుచుకుంటోంది. జగన్మోహన్ రెడ్డి తాను అన్ని మతాలను గౌరవిస్తానని చెబుతున్నా, పార్టీలోని కీలక నేతల మతపరమైన నేపథ్యాలను సాక్ష్యాధారాలతో సహా బయటపెట్టడం ద్వారా వైసీపీని హిందూ వ్యతిరేక పార్టీగా చూపించే ప్రయత్నం ముమ్మరంగా సాగుతోంది. దీనివల్ల తటస్థంగా ఉండే హిందూ ఓటర్లు వైసీపీకి దూరం అయ్యే ప్రమాదం ఉంది. తిరుమల వంటి సున్నితమైన అంశాల్లో తడబడటం, సొంత పార్టీ నేతల మతపరమైన క్లారిటీ లేకపోవడం వైసీపీకి పెద్ద మైనస్ పాయింట్లుగా మారుతున్నాయి.



## ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ దూకుడు...

-మొదటిపేజీ తరువాయి

డిపాజిట్లు, భూములు, ఇతర స్థిరాస్తులు ఉన్నాయి. ఏపీలో 2019కి ముందు మద్యం వ్యాపారం పారదర్శకంగా, డిజిటల్ ట్రాకింగ్‌తో జరిగేదని, అయితే ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం కావాలనే ఆటోమేటెడ్ విధానాన్ని రద్దు చేసి మాన్యువల్ విధానాన్ని తీసుకొచ్చిందని ఈడీ పేర్కొంది. ఈ కొత్త విధానం ద్వారా అధికారులకు విచక్షణాధికారాలు కట్టబెట్టి, తమకు నచ్చిన బ్రాండ్లకు అనుకూలంగా వ్యవహరించారని దర్యాప్తులో తేలింది. ఆర్డర్లు ఇవ్వాలంటే 15 నుంచి 20 శాతం ముడుపులు ఇవ్వాలని డిస్టిలరీలను సిండికేట్ సభ్యులు డిమాండ్ చేశారని, నిరాకరించిన వారి చెల్లింపులు నిలిపివేశారని ఈడీ ఆరోపించింది. ఈ అక్రమాల వల్ల ప్రభుత్వ ఖజానాకు దాదాపు రూ.3,500 నుంచి రూ.4,000 కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా వేసింది. వసూలు చేసిన ముడుపులను హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో దాచిపెట్టి, అక్కడి నుంచి తరలించినట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో కీలక నిందితులు 'సిగ్నల్ వంటి ఎన్‌క్రిప్టెడ్ యాప్స్ ద్వారా సంభాషణలు జరిపారని, దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని ఈడీ స్పష్టం చేసింది.

## ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు అస్వస్థత

-మొదటిపేజీ తరువాయి

దీంతో ఆయనను హైదరాబాద్‌కు తరలించారు. సిటీ న్యూరో సెంటర్‌లో చికిత్స అందించారు. కాగా ఆ తర్వాత ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కానీ మళ్లీ నేడు మండలిలో మాట్లాడుతున్న బొత్స మరోసారి అస్వస్థతకు గురయ్యారు. మండలిలో మరోసారి అస్వస్థతకు గురైన బొత్స: ద్రవ్య వినిమయ బిల్లు పై ప్రసంగిస్తుండగా బొత్స అస్వస్తతకు లోనయ్యారు. వెనక్కి తుల్లి పడబోతుండగా మరో సభ్యుడు పట్టుకున్నారు. బొత్స ఆరోగ్య పరిస్థితిని గుర్తించిన మండలి ఛైర్మన్ సభను ఓసారి వాయిదా వేశారు. సభ నుంచి తన ఛాంబర్‌కు వచ్చిన బొత్సకు అసెంబ్లీలోని వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. బొత్సకు బీపీ కాస్త ఎక్కువగా ఉన్నట్లు గుర్తించిన వైద్యులు బొత్సకు చికిత్స అందించే వైద్యులతో మాట్లాడి మందులు ఇచ్చి పంపారు.

### హైదరాబాద్‌కు బొత్స

కాసేపటికే తిరిగి సభకు వచ్చిన బొత్స ద్రవ్య వినిమయ బిల్లుపై ప్రసంగించారు. తిరిగి మరోసారి స్వల్ప అస్వస్తతకు గురి కావడంతో విశ్రాంతి తీసుకోవాలని సూచించినా వినకుండా ప్రసంగాన్ని ముగించే వరకు ఆయన మాట్లాడారు. అనంతరం అసెంబ్లీ లోని చాంబర్?కు రాగా వైద్యులు మరోసారి పరీక్షించారు. బొత్స ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు తెలిపారు. హైదరాబాద్?లో రెగ్యులర్?గా చికిత్స అందించే వైద్యులతో మాట్లాడిన బొత్స వారి సూచన మేరకు మరో సారి అక్కడకే బయలు దేరారు. చికిత్స కోసం శాసన సభ నుంచి నేరుగా హైదరాబాద్? కు బయలు దేరారు. పయ్యావుల పరామర్శ: మంత్రి పయ్యావుల కేశవ్? బొత్స ఆరోగ్య పరిస్థితిపై వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం బొత్స పరిస్థితి ఎలా ఉందని ఆరా తీశారు. తగినంత విశ్రాంతి తీసుకోవాలని బొత్సకు సూచించారు.

## 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

-మొదటిపేజీ తరువాయి

చర్యను చేపడుతున్నట్లు తెలిపారు. పిల్లలు సోషల్ మీడియా వినియోగంపై సీఎం చంద్రబాబు అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. 13 ఏళ్లలోపు వారు సోషల్ మీడియా ఉపయోగించకుండా నిషేధం విధించనున్నట్లు వెల్లడించారు. ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. 13 ఏళ్ల లోపు వారికి సంబంధించి సోషల్ మీడియా బ్యాన్ చేస్తే బాగుంటుందని ఆ వయసు లోపు వారికి సోషల్ మీడియా అందుబాటులో లేకుండా చేసే కార్యక్రమానికి 90 రోజుల్లో శ్రీకారం చుడతామని స్పష్టం చేశారు. 13-16 ఏళ్లలోపు వారికి సంబంధించి ఏం చేయాలన్నదానిపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సోషల్ మీడియా వల్ల మన పిల్లలు నష్టపోకూడదని. దానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. టెక్నాలజీని వాడుకుంటే ఆయుధంగా పనిచేస్తుందని, బానిసైతే జీవితాలు నాశనమవుతాయని అన్నారు. దావోస్?లో వెల్లడించిన మంత్రి లోకేశ్: ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో పిల్లలు సోషల్ మీడియా వినియోగించడంపై మంత్రి నారా లోకేశ్ అభిప్రాయాన్ని వెల్లడించారు. అలానే కొద్ది రోజుల క్రితం సచివాలయంలో నిర్వహించిన మంత్రులు, కార్యదర్శుల సదస్సులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ బాలబాలికలు సోషల్ మీడియా వినియోగించకుండా నియంత్రించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వినియోగంపై ప్రత్యేక చట్టం తీసుకొస్తామని ప్రకటించారు. సోషల్ మీడియా అడ్డం పెట్టుకుని అసభ్య దూషణలతో వ్యక్తిత్వ హననానికి పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. గతంలో అసభ్య పదజాలంతో రెచ్చిపోయిన వారిని వదిలిపెట్టకుండా నియంత్రించగలిగామని గుర్తు చేస్తూ మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని, ఏపీని అత్యంత సురక్షిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## ప్రపంచం దృష్టిని ఆకర్షించే వేదిక

-మొదటిపేజీ తరువాయి




ప్రపంచ రాజకీయాలు, అంతర్జాతీయంగా మారుతున్న ఆర్థిక వ్యవస్థపై చర్చించేందుకు అత్యున్నత వేదికగా 'రైసినా డైలాగ్'కు గొప్ప పేరుంది. 2016 నుంచి ఏటా నిర్వహిస్తున్న ఈ సదస్సు.. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన 'మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్' తరహాలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈసారి జరుగుతున్న 11వ ఎడిషన్ సదస్సులో దాదాపు 110 దేశాలకు చెందిన 2,700 మంది ప్రతినిధులు పాల్గొంటుండటం విశేషం. వివిధ దేశాల అధినేతలు, మంత్రులు, అత్యున్నత సైనిక అధికారులు, విధానకర్తలు, మేధావులు ఒకే వేదికపై గ్లోబల్ వ్యూహాలను చర్చించనున్నారు. ఈ ఏడాది ఈ సదస్సును సంస్కార, అన్వేషణ, సమన్వయం, పురోగతి అనే ఆసక్తికరమైన థీమ్‌తో నిర్వహిస్తున్నారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ ఈ సదస్సులో ప్రధాన ఉపన్యాసం చేయనున్నారు.

### సీఎం పర్యటన వివరాలు

ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు రేపు (మార్చి 7) ఉదయం 10.50 గంటలకు విజయవాడ నుంచి విమానంలో ఢిల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ వేదికగా జరిగే 'రైసినా డైలాగ్ 2026' సెషన్‌లో పాల్గొంటారు. సదస్సు ముగిసిన అనంతరం ఆయన తిరిగి అమరావతికి పయనమవుతారు.

### ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా ప్రసంగం

దేశంలోనే అభివృద్ధి పథాన నడుస్తున్న రాష్ట్రంగా ఏపీలో అమలు చేస్తున్న సుపరిపాలన, డిజిటల్ విప్లవం గురించి ముఖ్యమంత్రి తన ప్రసంగంలో సవివరంగా చెప్పనున్నారు. ప్రధానంగా రియల్ టైమ్ గవర్నెన్స్, డేటా ఆధారిత నిర్ణయాల ద్వారా సామాన్య ప్రజలకు పౌరసేవలను ఎంత వేగంగా, పారదర్శకంగా అందిస్తున్నారో వివరించనున్నారు. పాలనకు సాంకేతికతను జోడించి ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, సంపద సృష్టి, 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' వంటి అంశాలపై తన సుదీర్ఘ అనుభవాలను అంతర్జాతీయ ప్రతినిధులతో పంచుకోనున్నారు. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ ఆవిష్కరణల కేంద్రంగా, అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న దార్శనిక నిర్ణయాలను ప్రపంచ దేశాల ముందు ఉంచనున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎకోసిస్టమ్, భారీ డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ, నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీ కారిడార్ల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం వివరించనున్నారు. పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీని మార్చేందుకు చేస్తున్న కృషిని, భవిష్యత్ ప్రణాళికలను ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియజేయనున్నారు.

## హజ్రత్ ముస్కిన్ షా ఉరుసు మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరులు



**గుంతకల్లు మార్చి 6 (ప్రజా జ్యోతి):** మండలంలోని పాత కొత్త చెరువు గ్రామం వద్ద వెలిసిన హజరత్ ముస్కిన్ షా ఉరుసు మహోత్సవంలో గ్రామ కూటమి నాయకులు ఆహ్వా నం మేరకు ఎమ్మెల్యే గుమ్ములూరు గుంతకల్లు టిడిపి మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు పాల్గొని రాష్ట్రంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ప్రార్థిస్తూ స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.

## చలో విజయవాడ యాదవ క్షత్రియ శంఖారావం



**రాయచోటి మార్చి 06 ప్రజా జ్యోతి :** అఖిల భారతీయ యాదవ మహాసభ ఆధ్వర్యంలో మార్చి 8, 2026 (ఆదివారం) ఉదయం 10 గంటలకు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో భారీ బహిరంగ సభ జరగనుంది. యాదవుల ఆత్మగౌరవం, రాజకీయ ప్రాతినిధ్యం మరియు హక్కుల సాధనే లక్ష్యంగా ఈ 'శంఖారావం' నిర్వహిస్తున్నారు.ప్రధానమైన డిమాండ్లుజనాభా ప్రాతిపదికన 25 అసెంబ్లీ, 5 పార్లమెంట్, 2 రాజ్యసభ స్థానాల కేటాయింపు.తిరుమలలో ఇమ్మడి వీరనరసింఘరాయులు యాదవ్ పేరిట వసతి గృహ నిర్మాణం.రాజధానిలో 10 ఎకరాలు, ప్రతి జిల్లాలో 2 ఎకరాల స్థలంతో యాదవ హాస్టళ్ల ఏర్పాటు.పశుగ్రాసం కోసం ప్రత్యేక అడవి చట్టం (జీవో) మరియు గ్రామాల్లో బంజరు భూముల కేటాయింపు.డైరీ పరిశ్రమల స్థాపనలో యాదవులకు ప్రభుత్వ ప్రాధాన్యత.ఈ మహాసభకు జాతీయ అధ్యక్షుడు మహేష్ యాదవ్, ఎంపీ బీదా మస్తాన్ రావు, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లాకా వెంగళరావు తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. యాదవ సోదర సోదరీమణులందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు దివిటీ పద్మ యాదవ్ పిలుపునిచ్చారు.

## తండ్రి జ్ఞాపకార్థం... చలివేంద్రం ఏర్పాటు





**హోళగుంద, మార్చ్ 6, ప్రజా జ్యోతి న్యూస్: –** హోళగుంద మండల పరిధిలోని చిన్నహ్యాట గ్రామానికి చెందిన బీరప్ప (టీచర్) జ్ఞాపకార్థం ఆయన కుమారుడు జూనియర్ అసిస్టెంట్ బసవ గత 5 సంవత్సరాల నుంచి ప్రతి ఏడాది వేసవికాలంలో చలివేంద్రం నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం స్థానిక వాల్మీకి సర్కిల్ నందు టీచర్ బీరప్ప జ్ఞాపకార్థం వారి కుమారుడు బసవ, పలువురు ప్రముఖుల చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బసవ మాట్లాడుతూ ఎంతోమంది ప్రయాణికులు, విద్యార్థుల నీటి దాహం తీర్చడం కోసం నా తండ్రి జ్ఞాపకార్థం ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ చక్రవర్తి,ప్రకాశం,టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య, జనసేన మండల కన్వీనర్ అశోక్,ఎంపీపీ తనయుడు ఈసా, మల్లయ్య,కురువ సంఘం కన్వీనర్ కౌడికి రాజు, గౌరవ అధ్యక్షుడు రంగన్న,ఆలూరు తాలుక ప్రధాన కార్యదర్శి మల్లయ్య,తాలుక మాదాసి కురువ మండల సలహ దారుడు రామాంజనేయులు,మండల అధ్యక్షలు పంపాపతి,సాయిభేష్,కానిస్టేబుల్ సంజీవ్ సార్,సమతగేరి మంజు, శ్రీను, సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు,ఎల్లప్ప,ఆంజినేయ,నాగరాజ్, సుధా,పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## దిశ సమావేశం లో పాల్గొన్న జడ్పీ చైర్మన్ గిరిజమ్మ



**మార్చి 6 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు:–** అనంతపురంలోని జిల్లా పరిషత్ ఆవరణలో గల డీ.పీ.ఆర్.సీ భవన్ లో దిశ కమిటీ సమావేశం ప్రారంభమైంది. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అధ్యక్షతన ప్రారంభమైన సమావేశానికి జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, కలెక్టర్ ఆనంద్, సీఈఓ శంకర్, డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బయ్య వేదికపై ఆశీనులయ్యారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సేవలో జర్నలిస్ట్ 'నాగార్జున' మార్గదర్శకం..

పేద విద్యార్థిని భవిష్యత్తుకు దారి చూపి తీర్చిదిద్దిన వైనం

సేవా భావంతో ఆదర్శంగా నిలుస్తున్న బుడిపిటి నాగార్జున

చదువు నుంచి ఉద్యోగం వరకు అండగా నిలిచిన విలేకరి

పెళ్లి పందిరిలో సామాజిక సేవకుడికి కృతజ్ఞతలు చాటుకున్న యువతి



**ఎటపాక, మార్చి 06 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం గౌరిదేవిపేట గ్రామ పంచాయతీకి చెందిన ప్రముఖ సీనియర్ విలేకరి, సామాజిక సేవకులు బుడిపిటి నాగార్జున తన సేవాతత్వంతో ఏజెన్సీ ప్రాంతంలో ఆదర్శంగా నిలుస్తు న్నారు. వృత్తిరీత్యా జర్నలిస్టుగా బాధ్యతలు నిర్వహిస్తూనే, సామాజిక సేవపై మక్కువతో స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ అందరి ప్రశంసలు అందుకుం టున్నారు. ఆగిపోయిన చదువుకు ప్రాణం పోసి.. గౌరిదేవిపేట పంచాయతీ పరిధిలోని బాడిసవారిగుంపుకు చెందిన కాక అనూష అనే యువతి పేదరికం కారణంగా 6వ తరగతిలోనే చదువు ఆపేసింది. ఈ విషయం తెలుసుకున్న నాగార్జున.. ఆ బాలిక బంగారు భవిష్యత్తు కోసం చొరవ తీసుకున్నారు. తన సొంత ఖర్చులతో ఓపెన్ కేటగిరీలో పదవ తరగతి ఫీజు చెల్లించి, ఆమెను ఉత్తీర్ణురాలిని చేసే వరకు అండగా నిలిచారు. అనంతరం ఆమె భద్రాచలంలో నర్సింగ్ పూర్తి చేసేలా ప్రోత్సహించి, ప్రస్తుతం ఆమె ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. వివాహ వేడుకలో అపూర్వ దృశ్యం.. ఇటీవల జరిగిన అనూష వివాహ మహోత్సవంలో ఒక అరుదైన సన్నివేశం చోటుచేసుకుంది. కష్టాల్లో ఉన్నప్పుడు చేయూతనిచ్చి, తన జీవితాన్ని మలుపు తిప్పిన నాగార్జునను అందరి సమక్షంలో ఆమె కొనియాడారు. "ఆయన అందించిన సహకారం వల్లే నేను నేడు ఈ స్థాయిలో ఉన్నాను" అంటూ ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. బాధ్యత, సేవాభావం కలిస్తే ఒక వ్యక్తి జీవితం ఎలా మారుతుందో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనం. ఇలా ఎందరో పేద విద్యార్థులకు బాటలు వేస్తున్న నాగార్జునను ఏజెన్సీ ప్రజలు అభినందిస్తున్నారు.

# ఒకప్పుడు గురువు అంటే భయభక్తులు ఉండేవి, కానీ నేడు పరిస్థితి ఆందోళనకరంగా మారింది.





**మార్చి06: ప్రజా జ్యోతి రిపోర్టర్ : బి లోకేష్ :** విద్యార్థులు క్రమశిక్షణ తప్పడం, ఉపాధ్యాయులపైనే దాడులకు దిగడం సమాజం ఎటు వెళ్తోందో అన్న ప్రశ్నను రేకెత్తిస్తోంది. ఎన్టీఆర్ జిల్లా వీరవల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన ఈ ఘటన నిజంగా కలచివేసేలా ఉంది.

**పాఠశాలల్లో "కౌన్సెలింగ్" విధిగా ఉండాలి :** పరీక్షల ఒత్తిడి లేదా వ్యక్తిగత కారణాలతో విద్యార్థులు కోపానికి లోనవుతుం టారు. ప్రతి పాఠశాలలో ఒక ప్రొఫెషనల్ కౌన్సెలర్ ఉండాలి. విద్యార్థుల మానసిక స్థితిని గమనించి వారికి ఎప్పటికప్పుడు ధైర్యం, క్రమశిక్షణ నేర్పాలి.

**2. ఉపాధ్యాయులకు రక్షణ – స్పష్టమైన చట్టాలు :** అధికారుల నుండి లేదా విద్యార్థుల నుండి ఉపాధ్యాయులు వేధింపులకు గురైనప్పుడు వారికి అండగా నిలిచే "టీచర్ ప్రొటెక్షన్ యాక్ట్" లాంటి కఠిన నిబంధనలు ఉండాలి. ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించే వ్యవస్థ ఉండాలి.

**3. తల్లిదండ్రుల బాధ్యత :** పిల్లలు ఇంట్లో ఎలా ఉంటున్నారు, బయట ఎవరితో తిరుగుతున్నారు అనేది తల్లిదండ్రులు గమనించాలి. "నా కొడుకును కొడతావా?" అని టీచర్‌తో గొడవకు వెళ్లే బదులు, "మా వాడు ఎందుకు ఇలా ప్రవర్తించాడు?" అని విశ్లేషించుకోవాలి. బడిలో టీచర్, ఇంట్లో తల్లిదండ్రులు సమన్వయంతో ఉంటేనే విద్యార్థి దారిలోకి వస్తాడు.

**4. అధికారుల వేధింపులు తగ్గాలి :** 2026 నాటి పరిస్థితుల్లో మీరు అన్నట్లు యాప్‌లు, అటెండెన్స్, ర్యాంకుల ఒత్తిడితో టీచర్లు నలిగిపోతున్నారు. అధికారుల లక్ష్యం కేవలం ఫలితాలు మాత్రమే కాకుండా, టీచర్లు ప్రశాంతంగా బోధించే వాతావరణాన్ని కల్పించడం మీద కూడా ఉండాలి

**5.క్రమశిక్షణా చర్యలు (ero Tolerance) :** ఉపాధ్యాయుడిపై చేయి చేసుకున్న విద్యార్థి విషయంలో ఎలాంటి మొహమాటం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. లేదంటే ఇది మిగిలిన వారికి కూడా అలవాటుగా మారుతుంది. పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థి అయినా సరే, తప్పు చేస్తే శిక్ష పడాల్సిందే.

**ముఖ్య గమనిక:** గురువుకి ఇచ్చే గౌరవం కేవలం ఆ వ్యక్తికి ఇచ్చేది కాదు, అది మనం నేర్చుకునే విద్యకు ఇచ్చే గౌరవం. ఈ విలువలు మళ్ళీ బడిలో ప్రాణం పోసుకోవాలి.

# భారత దేశంలో చిచ్చు పెట్టడానికి, ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ట్రంప్ ఆదేశాలు జారీ చేశాడు.

**మార్చి06: ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్ :** దేశం ప్రమాదం లో పడబోతోంది. ఈ దిగువ సమాచారం ప్రతి భారతీయుడికి 24 గంటలలో చేరాలి.ఆపరేషన్ 37 అంటే ఏమిటిఈ రోజు భారతదేశం ఎందుకు అత్యంత ప్రమాదంలో ఉంది క్రింద చదవండి ఇది అక్షరాలా నిజం. దేశ శత్రువుల, దేశద్రోహుల యొక్క "ఆపరేషన్ 37", మోడీ ప్రభుత్వాన్ని కూలదోయడానికి ఇప్పటికే ప్రారంభమైంది. మోడీని తొలగించడానికి అమెరికా అధ్యక్షుడు సీఐఏ మరియు డీప్ స్టేట్‌కు 12 నెలల సమయం ఇచ్చారు. ప్రజలను కులాల వారీగా, ప్రాంతాల వారీగా విభజించడం, ప్రజాశాంతికి భంగం కలిగేలా మోసపూరిత ఉద్యమాలు, దొంగ ఓట్లు లాంటి తప్పుడు ఆరోపణలు సాకు గా తీసుకునే ప్రణాళిక దేశ ద్రోహులు ఇప్పటికే ఏర్పరచుకున్నారు. జగదీష్ ధన్‌ఖర్ విషయం దీనికి ఒక ఉదాహరణ.కనీసం 37 మంది బీజేపీ ఎంపీలను చీల్చి, బీజేపీని విభజించడమే వారి లక్ష్యం---కొన్నిసార్లు సుంకాల పేరుతో, కొన్నిసార్లు రిజర్వేషన్ల పేరుతో, మరికొన్నిసార్లు కుమ్మక్కైన రైతు నాయకుల ద్వారా. లింగ వివక్ష మరియు మతపరమైన ఉద్యమాలను రెచ్చగొట్టి, బంగ్లాదేశ్‌లో జరిగిన దానిలాంటి అరాచకాన్ని సృష్టించి ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి వారు ప్రయత్నిస్తారు. దక్షిణ భారతదేశం మరియు మహారాష్ట్రలో జరుగుతున్న హిందూ నిరసనలు, అలాగే కొంతమంది నాయకులు జన్మాష్టమి నాడు గొడ్డు మాంసం తింటామని చేసిన ప్రకటనలు దీనికి మరో ఉదాహరణ.ముఖ్యంగా హిందువులను విభజించడానికి ప్రయత్నం జరుగుతుంది. అదనంగా, పాకిస్తాన్‌ను రెచ్చగొట్టి, ఉక్రెయిన్-రష్యా యుద్ధం లాంటి సుదీర్ఘ యుద్ధంలో భారతదేశాన్ని చిక్కుల్లో పడేసి ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడానికి కూడా ప్రయత్నం జరుగుతుంది.12 నెలల్లోపు ప్రతిపక్షాలు, డీప్ స్టేట్ మరియు ట్రంప్ మోడీని కూలదోయడంలో విఫలమైతే, వారు అతనిపై ప్రాణాంతక దాడి చేయడానికి వెనుకాడరని ఖచ్చితంగా చెప్పవచ్చు, ఎందుకంటే భారతదేశం యొక్క పురోగతి అమెరికా పతనానికి దారితీస్తోంది. ఈ రోజు అమెరికా అత్యంత అప్పుల దేశం మరియు భారతదేశం అభివృద్ధి చెందడాన్ని చూడటానికి ఇష్టపడదు.భారతదేశం తన అత్యంత క్లిష్ట సమయాలను ఎదుర్కొంటోంది. దేశాన్ని మరియు తమను తాము రక్షించుకోవడానికి హిందువులు మరింతగా ఐక్యమవ్వాలి. ఇతర వర్గం ఎప్పటికీ మీకు అండగా నిలబడదు, ఎందుకంటే వారి లక్ష్యం గజ్వా-ఎ-హింద్‌ను పూర్తి చేయడమే. హిందువులారా, మేల్కొనండి, ఐక్యంగా ఉండండి, అప్రమత్తంగా ఉండండి మరియు మీ బంధువులను, స్నేహితులను మరియు పొరుగువారిని కూడా అప్రమత్తంగా ఉంచండి.

**జై హింద్, భారత్ మాతా కీ జై. వందే మాతరం.:** దయచేసి దీనిని చదివి, మీ స్నేహితులు, గ్రూపులు, పరిచయస్తులు మరియు వారి పరిచయాలందరికీ పంపండి. ప్రతి ఒక్కరూ కనీసం 1,000 మందికి చేరేలా చూడాలి. మీ ప్రయత్నాల వల్ల కలిగే డొమినో ప్రభావం ఏమిటంటే, వారంలోనే అది 10 కోట్ల మందికి చేరుకుంటుంది, మరియు మూడు వారాల్లోనే 100 కోట్ల మందికి చేరుకుంటుంది.

# అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం




**(గార్లదిన్నె ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 06) :** అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలంలో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యమున అమెరికా-ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై చేస్తున్న యుద్ధమును వెంటనే ఆపాలని డ్యాం రోడ్ లో నిరసన తెలియజేయడం జరిగింది. ఇరాన్ దేశంలో యురేనియం నిలువలు ఉన్నాయని, బాంబులు తయారు చేస్తున్నదని ఏకపక్షమున యుద్ధం చేస్తూ ఒక పాఠశాలపై బాంబులు వేయడం వలన దాదాపు 160 మంది చిన్నపిల్లలు చనిపోవడం జరిగింది. 1000 మంది దాకా సామాన్య పౌరులు చనిపోవడం జరిగింది. ఇరాన్ దేశంలో ఉన్న ఆయిల్ నీ సొంతం చేసుకోవాలని అమెరికా యుద్ధం చేస్తున్నది. ప్రపంచ దేశాలపై ఏదో ఒక తప్పు చూపించి యుద్ధం చేయడం జరుగుతున్నది. ఇరాన్ దేశ నేతలతో వెంటనే శాంతి చర్చలు జరపాలని అఖిల భారత రైతు కూలీ సంఘం తెలుపుచున్నది. రష్యా ఉక్రెయిన్ మధ్య యుద్ధం సృష్టించినది మొన్న వెనిజులా దేశం అధ్యక్షుని భార్యని అపహరించడం జరిగింది. లిబియా దేశ అధ్యక్షుడిని చంపించడం జరిగినది. ఇరాక్ దేశం పై యుద్ధం ప్రకటించి సద్దాం హుస్సేన్ ని ఉరి తీయించడం జరిగింది. అన్ని దేశాల మధ్య సమస్యలు సృష్టిస్తూ ప్రపంచ ఆధిపత్యం తన గుప్పెట్లో తీసుకోవాలని సామ్రాజ్యవాద దేశమైన అమెరికా చేస్తున్నది. ఇరాన్ పై యుద్ధం వెంటనే ఆపాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండు చేయడమైనది. ఈ నిరసన కార్యక్రమానికి అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ, ఐఎఫ్ యుటి జిల్లా కమిటీ సభ్యులు ఎర్రిస్వామి, ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యుడు రంగనాయకులు, తిరుపాలు గార్లదిన్నె మండలం కమిటీ, శర్మాస్ వలి, బాబావలి, మంగమ్మ, పెద్దన్న, వెంకటేశు, పట్టణ పేదల సంఘం జిల్లా అధ్యక్షుడు వీరనారప్ప, ఉపాధ్యక్షుడు ఫక్రుద్దీన్, టౌన్ కమిటీ మున్నా, కటారి రాజు, నాగరాజు మరియు సింగనమల మండలం నుండి శ్రీరాములు, సూర్య, మహిళా సంఘం నుండి శోభక్క, లక్ష్మీదేవి, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

# కాలజ్ఞాన తత్వాలను బోధించిన యోగి, హేతువాది, సంఘ సంస్కర్త. సాక్షాత్ దైవ స్వరూపుడు వీరబ్రహ్మేంద్రస్వామి

**బ్రహ్మంగారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరా కుటుంబ సభ్యులు**

**గుంతకల్లు మార్చి 6 (ప్రజా జ్యోతి):** శుక్రవారం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ నందు శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి మరియు గుమ్మనూరు శ్రీనివాసులు మరియు ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు గుమ్మ నూరు కుటుంబ సభ్యులకు ఘనంగా స్వాగతం పలికి శాలువాలు కప్పి పూలమాలల తో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం గుమ్మ నూరు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ( 1608-1693) 17వ శతాబ్ద ములో కాలజ్ఞాన తత్వాలను బోధించిన యోగి, హేతువాది, సంఘ సంస్కర్త. సాక్షాత్ దైవ స్వరూపుడు. పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి తన కాలజ్ఞానములో భవిష్యత్తు గురించి చెప్పిన చాలా విషయాలు నిజమయ్యాయి. ప్రపంచంలో ఏం జరుగుతుందో ముందే రాసినటువంటి శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం గా పూర్తి చేసిన ఆలయ కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాము అని తెలిపారు. అలాగే గుంతకల్లు నియోజకవర్గం లో ఎక్కడ నూతన ఆలయ నిర్మా ణాలు చేపట్టిన అండగా నిలిచి విరాళాలు ఇవ్వడంతో పాటు ప్రభుత్వం తరపున కూడా నిధులు రావడానికి ఎమ్మెల్యే లెటర్ ప్యాడ్ ను ఇవ్వడం కూడా జరిగిందని, సనాతన హిందూ ధర్మం కోసం కచ్చితం గా గుమ్మనూరు కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యుద్ధం వద్దు - శాంతి ముద్దు




**గుంతకల్లు మార్చి 6 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా చేస్తున్న టువంటి దాడులను యుద్ధా లను ఆపాలని ఇరు దేశాలలో శాంతిని నెలకొల్పాలని, యుద్ధం వద్దు శాంతి ముద్దు అంటూ నినాదాలు చేస్తూ స్థానిక సిపిఎం పార్టీ కార్యా లయం వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిం చి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేప ట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ జిల్లా కార్యద ర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసు లు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సురేంద్రబాబు, రంగమ్మ పట్టణ కమిటీ సభ్య లు అబ్దుల్లా, శాషా, రాము నాయక్, ఐద్వా మహిళా సంఘం నాయకు రాలు సుగుణ, ప్రభావతి, తులసి, శివమ్మ మరియు విద్యార్థి సంఘం నాయకులు వెంకీ, డివైఎఫ్ఐ ఆలూరు నాయకు లు మైనుద్దీన్, భాష, రజక సంఘం నాయకులు రాము, చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు తిమ్మప్ప, క్రిస్టియా నిటీ మైనార్టీ నాయకులు డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# సెన్సస్ 2027 ప్రక్రియపై కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం

**భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక జనగణన- 2027 (16వ జనాభా లెక్కలు) ప్రక్రియ వై ఎస్ ఆర్ కడప జిల్లాలో పగడ్బందీ నిర్వహణ కు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యం లో జిల్లా యంత్రాంగం చర్యలు.**





**మార్చి 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** సెన్సస్ ఆఫ్ ఇండియా 2027 పై 6- 03- 26 నుండి 8- 03- 26 వరకు మొదటి విడత శిక్షణ కార్యక్రమ నిర్వహణ(హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్) లో భాగంగా జిల్లా, మున్సిపల్ కార్పొరేషన్ స్థాయి లో సెన్సస్ ఫంక్షనరీస్ తో శిక్షణ నకు సంబంధించి శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సభా భవన్ నందు జ్యోతి ప్రజ్వలన తో శిక్షణా కార్య క్రమం ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జిల్లా జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా, డి ఎఫ్ ఓ వినీత్ కుమార్, జాయింట్ డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ డా.జగన్నాథ్ మాఝి. ఈ కార్యక్రమం లో పాల్గొన్న డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు, రాజం పేట సబ్ కలెక్టర్ భావన, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ దివాకర్ బరిహ, సెన్సస్ జిల్లా ఇంచార్జి మోహన్ రమణ,సెన్సస్ జిల్లా నోడల్ అధికారి కిరణ్ కుమార్,కె ఎం సి కమిషనర్ రాకేష్,ఆర్ డి ఓ లు చంద్ర మోహన్,చిన్నయ్య,లతో పాటు ఛార్జ్ లెవెల్ సెన్సస్ అధికారులుపాల్గొన్నారు. జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి డా. శ్రీధర్ చెరుకూరి కామెంట్స్..ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో సెన్సస్ ఆఫ్ ఇండియా విభాగం నుండి ప్రత్యేక అధికారులు ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరై జిల్లాలో నిర్వహించే జనగణన సర్వే నిర్వహణపై జిల్లా, మున్సిపల్, ఛార్జ్ లెవెల్ సెన్సస్ సర్వే నిర్వాహకులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మే 1 నుండి మే 30వ తేదీ వరకు గణాంక సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో గతంలో కుటుంబ వివరాలను పేపర్లలో నింపే విధానంకు బదులు డిజిటల్ మోడ్ లో యాప్ ద్వారా అత్యంత సులభంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికలు ఎంత సున్నితంగా, జాగ్రత్తగా, సమన్వయంతో, బాధ్యతతో ప్రాధాన్యతగా నిర్వహిస్తామో అంతే ప్రాముఖ్యతతో ఈ జనగణన సర్వే ప్రక్రియను కూడా జాగ్రత్తగా తప్పులు లేకుండా నిర్వహించాలన్నారు.

# సురక్షిత ఆహారం ను విక్రయించండి

**- ఫుడ్ ఇన్స్పెక్టర్ హరిత**



**మార్చి 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ఈ రోజు ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ ఆధ్వర్యంలో మైదుకూరు పట్టణములోని కిరాణా మార్చంట్ అసోసియేషన్ భవనం లో పట్టణ పరిధి లోని కిరాణా దుకాణములు హోటల్ బేకరీ షాప్ ల యజమానులతో అవగాహనా సధస్సు నిర్వహించడం జరిగినది. ఈ సధస్సు లో ఫుడ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ కలర్స్ కలిగిన ఆహార పదార్థాలు కల్తీ నూనెలు టెస్టింగ్ సాల్ట్ బెల్లం బఠాని పీచు మిఠాయిలు సాల్టు విషపూరిత రసాయనాలు కలిగిన వస్తువులను విక్రయించకూడదని అలా విక్రయిస్తే షాపులపై తనిఖీలు చేసికేసులు పెడతామని తెలపడం జరిగింది అలా ఏవైనా సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9440379755, 08645 2410295 నెంబర్ లకు పిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా కిరాణా మర్చంట్ అసోసియేషన్ వారు ఫుడ్ ఇన్స్పెక్టర్ హరిత, డిప్యూటీ తాసిల్దారు చంద్రావతి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఫుడ్ ఇన్స్పెక్టర్ హరిత డిప్యూటీ తాసిల్దారుచంద్రావతి కిరాణా మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దొంతుసుబ్రహ్మణ్యం మాజీ అధ్యక్షులు నేతి రెడ్డయ్య సభ్యులు పాల్గొన్నారు.

# శిథిల వ్యవస్థకు చేరిన తుంగభద్ర హైలెవెల్ ప్రధాన కెనాలను ఆధునికరణ చేయాలి

**:సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి. జగదీష్**




**గుంతకల్లు మార్చి 6 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో సాగుబడి భూమిని పెంచుకోవడంతో పాటు రాయలసీమ సాగునీటి అభివృద్ధి కోసం సిపిఐ పార్టీ రాష్ట్ర ప్రభుత్వాలపై నిరంతర ఉద్యమ చేస్తామని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. జగదీష్ తెలిపారు. శుక్రవారం స్థానిక వీటి పకీరప్ప భవనం నందు ఏర్పాటుచేసిన విలేకరు ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగభద్ర నుండి 104 కిలోమీటర్ వద్ద ఆంధ్ర కర్ణాటక బార్డర్ ఉందన్నా రు. అక్కడ వారు అంతకు ముందు కాల్వను సమర్థవం తంగా నిర్వహించుకొని 4000 క్యూసెక్కులన్నిటి నీపారుదల చేసుకునేటట్టుగా ఏర్పాటు చేసుకున్నారన్నారు. అయితే ఏపి బార్డర్లో 105 నుండి 129 కిలోమీటర్ల వరకు వచ్చేటు వంటి కాలువను పరిశీలిస్తే కనీసం 2 వేల క్యూసెక్కుల నీటి పారుదల నీటిని విడుదల చేసిన కాలవలు ముక్కలు చెక్కలైపోతాయని, సరైన నిర్వహణ లేదని, సరైన నిర్వ హణ లేకపోవడంతో రాయల సీమ రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుంద న్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నటు వంటి టిడిపి నాయకులు పయ్యావుల కేశవ్, కాల్వ శ్రీనివాసులు వేలమంది కార్య కర్తలను వెంటవేసుకొని నిరస న కార్యక్రమాలు నిర్వహించారని, నేడు అధికారంలోకి వచ్చిన తరువాత జిల్లా వాసులను పట్టించుకోకా పోగా. ఏపి డ్యాం కాల్వ పై ఏ నిర్ణయం తీసుకున్నారో తెలియలేద న్నారు. నేటి బడ్జెట్లో కేంద్రం 6 వేల కోట్లు, రాష్ట్ర 30 వేల కోట్లు నిధులు కేటాయించారని అందు లో రాయలసీమను గుర్తుంచుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 105 కిలోమీటర్ నుండి 129 కిలోమీటర్ ఉన్న కాలువలను పూర్తిగా పునః నిర్మాణం చేసి నాలుగువేల క్యూసెక్కులు నీటి ప్రవాహం జరిగేలా చేరికలు తీసుకోవాలన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న నాయకులు పాదయాత్రకు సార్థక సాధించు కోవాలన్నారు. గతంలో టీబీ డ్యాం ద్వారా నీరు ప్రవహించ డంతో కర్నూలు జిల్లా అయిన అనంతపురం కొద్దివరకు సస స్యమలమైందని, అధికారులు, ప్రభుత్వ అధినేతలు నిర్లక్ష్యం కారణంగా బీడుబారిన రాయలసీమను సస్యశ్యాలను చేయడం కోసమే మేము ఉద్యమాలు చేపడుతున్నా మన్నారు. ప్రతిపక్షంలో ఉన్న నాయకులు, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా నిర్ల క్ష్యం వహిస్తే దశలవారీగా ఉద్యమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోవిందు, నాయకులు మహేష్, దాసరి శ్రీనివాసులు, సిపిఐ పార్టీ డివిజన్ కార్యదర్శి వీర భద్ర స్వామి, పట్టణ కమిటీ సభ్యులు ఎండి గౌస్, నాయకు లు ఈశ్వరయ్య, రామాంజనే యులు కార్యకర్తలు పాల్గొన్నా రు.

# రేషన్ బియ్యాన్ని అక్రమంగా రైస్ మిల్లులకు తరలించి, పాలిష్ చేసి ప్రక్క రాష్ట్రాలకు అమ్ముతున్న మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సీపీఐ**



**అన్నమయ్య జిల్లా మార్చి 06 ప్రజా జ్యోతి :** పేదల పొట్ట నింపే రేషన్ బియ్యాన్ని అక్రమంగా రైస్ మిల్లులకు తరలించి, పాలిష్ చేసి ప్రక్క రాష్ట్రాలకు అమ్ముతున్న మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి సీపీఐ డిమాండ్ పీలేరు, మదనపల్లి పట్టణంలో పేదల పొట్ట నింపే రేషన్ బియ్యాన్ని అక్రమంగా రైస్ మిల్లులకు తరలించి, పాలిష్ పట్టి ప్రక్క రాష్ట్రాలకు తరలిస్తున్న రేషన్ మిల్లుల యజమానులపై రేషన్ బియ్యం మాఫియాపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, రైస్ మిల్లుల లైసెన్స్ లు రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు పేద ప్రజలకు ప్రభుత్వం పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా మిల్లులకు తరలించి పాలిష్ చేసి ఇతర ప్రాంతాలకు అమ్మడం అనేది తీవ్రమైన నేరమని,ఈ వ్యవహారం వెనుక ఉన్న పెద్ద ముఠాలను బయటపెట్టి కఠినంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదల కడుపు నింపాల్సిన బియ్యాన్ని కొందరు వ్యాపారులు లాభాల కోసం అక్రమంగా వ్యాపారం చేయడం అసహ్యకరమైన విషయని. పీలేరు ,మదనపల్లె పరిసర ప్రాంతాల్లో రేషన్ బియ్యం అక్రమ రవాణా చాలా కాలంగా జరుగుతున్నదని ఆరోపించారు. విజిలెన్స్ అధికారులు ఒక్కసారి దాడులు చేసి ఆగిపోకుండా నిరంతరం తనిఖీలు నిర్వహించి ఈ అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని అదే సమయంలో ఈ అక్రమ వ్యవహారాల్లో పాలుపంచుకున్న మిల్లుదారులు, మధ్యవర్తులు, అధికారులు ఎవరైనా ఉన్నట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# ఇండియన్ గ్లోబల్ హై స్కూల్ నందు వార్షికోత్సవ వేడుకల కార్యక్రమం






**ఆళ్లగడ్డ మార్చి 06 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ టౌన్ లోని పాంపల్లి రోడ్డు వైపు ఉన్న ఇండియన్ గ్లోబల్ హైస్కూల్లో కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ దస్తగిరి భాష, డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ బాలస్వామి రెడ్డి ఆధ్వర్యంలో స్కూల్ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమాన్ని పురస్కరించుకొని ముఖ్యఅతిథిగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా విచ్చేసి స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులను విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల సభ ఉద్దేశించి సందేశానిస్తూ దేశాన్ని అభివృద్ధి చేసేది విద్య, విద్య విద్యార్థి యొక్క మేధస్సును వ్యక్తిత్వాన్ని వికసింపజేసి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేది అత్యంత శక్తివంతమైన ఆయుధమని తెలుపుతూ విద్యార్థులకు చదువులతో పాటు క్రీడలు మరియు వారిలోనున్న సృజనాత్మక జ్ఞాన సంస్కృతిక కార్యక్రమాలు ప్రతిభా కార్యక్రమాల ప్రదర్శించే వేదిక ఈ వార్షికోత్సవ స్ఫూర్తి అని తెలియజేశారు విద్యార్థులను విలువలతో కూడిన సంస్కా రవంతమైన విద్యను అందించి సమాజానికి మంచి పౌరులు అందించే బాధ్యత ఉపాధ్యాయుని విద్యాసంస్థలన్నీ తెలుపుతూ తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో శ్రద్ధ వహించి మంచి భవిష్యత్తుకు ఉపాధ్యాయులతో చర్చించే దిశగా ఉండాలి సెల్ఫోన్ల విషయంలో జాగ్రత్త వహించి విద్యార్థులకు ఇవ్వకుండా బైకులు కూడా నడిపేందుకు ఇవ్వకుండా ఉండేందుకు జాగ్రత్త వహించి సమాజ హితం కోసం పాటుపడవలని తల్లిదండ్రులకు సూచించడం జరిగింది. కరస్పాండెంట్ దస్తగిరి భాష డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల నుండి విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దుతూ క్రమశిక్షణ దేశభక్తి విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని సభాముఖంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలతో పాటు జానపద గేయాలైన చెక్కభజన కార్యక్రమం విశేషంగా ఆకట్టుకోవడం జరిగింది.

# టమోటా ధర కిలో 2



**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి మార్చి = 6 :** కోవెలకుంట్లలో ప్రతి శుక్రవారం మార్కెట్ సంత జరుగుతుంది అసంతలో కిలో టమాట 2 రూపాయలకే పడిపోవడంతో, కనీస గిట్టుబాటు ధర లేక రైతులు పెట్టిన ఖర్చు కూడా తిరిగి రాక ఆవేదనతో కన్నీరు పెట్టుకుం టున్నారు. అయితే వారి సమస్యలపై దృష్టి సా రించాల్సిన వ్యవసాయ శాఖ మంత్రి మాత్రం వాటిని పట్టించుకోకుండా, మండలిలో చైర్మన్ మతంపై చర్చలు చేస్తూ సమయం గడు పుతున్నారు. ఇది ఆంధ్ర రాష్ట్రంలో అధి కారంలో ఉన్నా పాలకుల తీరు. రైతుల కంట్లో కన్నీరుంటే పాలకుల మొహాల్లో మాత్రం చిరునవ్వులు

# గృహ ప్రవేశానికి మాజీ ఏమ్మెల్యే కాటసాని





**బనగానపల్లె ప్రజా జ్యోతి మార్చి =6 :** బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం రామాపురం గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు,ఎంపిటిసి పేరం వెంకట సుబ్బారెడ్డి గారి నూతన గృహ ప్రవేశానికి హాజరు అయిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు, ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి గారుసిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,రమేష్ రెడ్డి,రామసుబ్బారెడ్డి, సుధాకర్ రెడ్డి,గిరి,రామారావు,బొబ్బల మధు,ప్రమోద్ గౌడ్ , గౌరుగారి నాగేశ్వర్ రెడ్డి,కోటపాడు ఈశ్వర్ రెడ్డి,వైఎస్సార్సీపీనాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు

# తండ్రి వర్ధంతికి క్రికెట్ కిట్లు పంచిన తనయులు.





**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి.మార్చి6 :** కోవెలకుంట్ల మండల పరిధిలోని కంపమల్ల గ్రామంలో శింగారెడ్డి గారి భాస్కర్ రెడ్డి వర్ధంతి సంధర్భంగా తన తండ్రి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం సొంత గ్రామంలో ఎదోక కార్యక్రమం చేస్తూ ఉండేవారం అని రామ్ లక్ష్మణు అన్నారు ఇ వర్ధంతికి గ్రామంలోని వాజ దీజ కాలని పిల్లలు వచ్చి అడుగడంతో మాతండ్రి భాస్కరెడ్డి వర్ధంతి సంధర్భంగా శుక్రవారం దీజ. వాజ. కాలనీలకు చెందిన పిల్లలకు ఈ వర్థింతికి క్రికేట్ కిట్లుఇచ్చామంన్నా త్వరలో స్కూలకు చెలవులు వస్తాయి కనుక ఆడుకోడానికి క్రికెట్ కిట్లు ఇవడం జరిగిందన్నారు క్రీడలు ఎంతో ఉల్లాసాని ఇస్తాయన్నారు పల్లే టూర్లే పటు కొమ్మలు నేటి బాలురే రెపటి పౌరులు మేము పుట్టిన గ్రామానికి ఎదోక కార్యక్రమం చేయడం చాలసంతోసంగా ఉంద్దంన్నారు ఈ కార్యక్రమంలో శింగారెడ్డిగారి ప్రతాపరెడ్డి తంబ్బల్ల మహేశ్వరయ్య తదితరులు పాల్గోన్నారు

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ మండలి సభ్యుల జీతాలు పెంపు.

**బనగానపల్లె ప్రజా జ్యోతిమార్చి = 6 :**
ఎమ్మెల్యేల ఎమ్మెల్సీల జీతాలు 95,000 నుండి 1,50,000.
ఇంటి అద్దె 25000 నుండి 50,000.
రైల్వే చార్జీలు 1,00,000,
పేపర్ ఖర్చులు 1,00,000.
మాజీ ఎమ్మెల్యే పెన్షన్ 25,000 నుండి 50,000.
ఎమ్మెల్యే కారు లోను 10,00,000 నుండి 25,00,000 కు పెంపు.
దయచేసి ఈ సందేశన్ని అన్ని గ్రూప్లకు ఎంపండి. ఎందు కంటే మనకు ఎ కొద్దిగా జీతం పెరగినా మీడియ తేగ publicity ఇస్తుంది.ఇది అశీదరికి తెలియాలి.అబ్బబ్బబ్బ . . . . . ఏం పెంచుకున్నారండి మీ జీతాలు! ఉద్యోగులకు 23% పి.ఆర్.సి. ఇచ్చినందుకు పి.ఆర్.సి. కమీషన్, ఎన్నెన్ని సమావేశాలు, సంప్రదింపులు, సంఘ నాయకులకు ఎన్నెన్ని నిద్రలేని రాత్రులు, ఊగులాటలు, ఊసులాటలు, మరలా ద్విసభ్య కమిటీలు, త్రిసభ్య కమిటీలు. జూ కమిటీ దానిపైన సమావేశాలు, సంప్రదింపులు, అయినా చాలా ఎక్కువే ఇచ్చేశామని ప్రజల్లోకి వెళ్ళి చెప్పడం.ఉద్యోగులకేమో 23% ఇవ్వడానికి రాష్ట్రం కష్టాలలో ఉందా? మరి ఇప్పుడు మీ జీతాలు 58% పెంచుకుంటే రాష్ట్రం కష్టాలనుంచి బయట వచ్చేసిందా (కష్టాలు తీరిపోయాయేమో).2004 సెప్టెంబర్ తరువాత చేరిన ఉద్యోగులకేమో పాత పెన్షన్ లేదా? కొత్త పెన్షన్ అమలా? మరి 2004 సం " తరువాత ఎన్నికైన ఎమ్.ఎల్.ఏ.లు, ఎమ్.ఎల్.సీ లకు మాత్రం ఏకంగా ?50000/- పెన్షన్. సి.పి.ఎస్. ఉద్యోగులు ఎంత దురదృష్టవంతులు

# జోరుగా గడపగడపకు సీపీఐ



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,మార్చి 6 :** సీపీఐ రాష్ట్ర పిలుపు మేరకు మండల కమిటీ ఆధ్యర్యంలో చేపట్టిన గడపగడపకు సీపీఐ కార్యక్రమం కుక్కునూరు మండలంలో జోరుగా కొనసాగుతుంది.శుక్రవారం పెద రాయిగూడెం,కివ్వాక గ్రామాల్లో నాయ కులు గడపగడపకు తిరిగి విరాళాలను సేక రించారు. అనంతరం సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె.లక్ష్మయ్య మాట్లా డుతూ,కార్మిక,కర్షక హక్కుల సాధన కోసం పోరాడి సాధించుకున్న ఘనత ఒక్క సీపీఐ కి మాత్రమే దక్కుతుందని పేర్కొన్నారు.కాగా వేసవి దృష్టా గ్రామాల్లో తాగునీటి కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఆయిన డిమాండ్ చేశారు.కాగా గడపగడపకు కార్యక్రమానికి గ్రామాల్లో విశేష స్పందన లభిస్తుంది.దివ్యాంగుల సైతం విరాళాలు ఇవ్వడానికి ముందుకు రావడంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా.శ్యామల, మైసాక్షి.వెంకటాచారి, కురాకుల.బాబూరావు, పల్లెల.భిక్షం,సోడే.నాగేష్, సోడే.ఇరమయ్య,మల్లయ్య, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నిర్వహించనున్న వద్దిరాల సుంకులమ్మ తిరునాళ్లు

గురువారం నుండి పూజా కార్యక్రమాల ప్రారంభం
దొడియం గ్రామస్తుల ఆధ్వర్యంలో చెక్క భజన
ఆచార్య అభినవ శంకరానంద వారి ఆధ్యాత్మిక ప్రవచనం
నెల్లూరు కోవెల ఈవెంట్స్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు
హైదరాబాద్ శ్రీనివాస్ బృందం జానపద కచేరి
అఖిల భారత ఒంగోలు జాతి ఎద్దుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ



**మార్చి 06 ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ మారుతి శంకర్ :** మైలవరం మండలంలోని వద్దిరాల గ్రామంలో శ్రీ సుంకులమ్మ అమ్మవారి తిరునాళ్లు ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్థులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ తిరునాళ్లకు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. ఆలయాన్ని పూలతో అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.ఈ నెల 19-03-2026 గురువారం ఉదయం నుండి పూజా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. ఆ రోజు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేసి భక్తులకు దర్శనాలు కల్పించనున్నారు. 20-03-2026 శుక్రవారం తిరునాళ్లలో భాగంగా దొడియం గ్రామస్తుల ఆధ్వర్యంలో చెక్క భజన కార్యక్రమంగురువుచెన్నయ్యనాయకత్వంలోనిర్వహించనున్నారు అదే రోజు రాత్రి 7 గంటలకు ఆచార్య అభినవ శంకరానంద వారి ద్వారా ఆధ్యాత్మిక ప్రవచనం జరగనుంది. అనంతరం రాత్రి 9 గంటలకు నెల్లూరు కోవెల ఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అలాగే 21-03-2026 శనివారం హైదరాబాద్కు చెందిన శ్రీనివాస్ బృందం వారి ద్వారా జానపద కచేరి నిర్వహించనున్నారు.ఇక 21, 22, 23 తేదీలలో (శని, ఆది, సోమవారాలు) తిరునాళ్లలో భాగంగా అఖిల భారత ఒంగోలు జాతి ఎద్దుల ప్రదర్శన నిర్వహించనున్నారు. వివిధ ప్రాంతాల నుండి రైతులు తమ ఎద్దులను తీసుకువచ్చి ప్రదర్శించనుండగా, ఈ కార్యక్రమం తిరునాళ్లలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.తిరునాళ్ల సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

# వైఎస్ఆర్ సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మాలే వెంకటరమణ నియామకం



**రాయచోటి మార్చి 06 ప్రజా జ్యోతి :**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైన మాలే వెంకట రమణ శుక్రవారం రాయచోటిలోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, అన్న మయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ రెడ్డి, అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషు లందరికీ పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా ప్రారంభమైన తన రాజకీయ ప్రస్థానం నేడు రాష్ట్ర స్థాయి పదవిని అందు కోవడం ఎంతో గర్వకారణమని ఆయన అన్నారు. ఈ పదవీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేందుకు తన వంతు కృషి చేస్తానని మాలే వెంకటరమణ తెలిపారు.

# రౌతులపూడిలో ఐసిడిఎస్ సిడిపివో వెంకటలక్ష్మి ఆదేశాలతో గర్భిణీ స్త్రీలకు అవగాహన



**కాకినాడ జిల్లా మార్చి 06( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** శంఖవరం ప్రాజెక్టు సిడిపివో వెంకటలక్ష్మి ఆదేశాలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 2 నుంచి మార్చి 20 వరకు జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా రౌతులపూడి సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు చేసి వారు తీసుకోవలసిన జాగ్రత్తలు,ఆహారంపై అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా గైనిక్ డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వస్తున్న అన్ని సేవలు గర్భిణీ స్త్రీలు వినియోగించుకోవాలని,పౌష్టికాహారం తీసికోని ఆరోగ్యవ ంతమైన బిడ్డకు జన్మని ఇవ్వాలని వివరించారు.సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకం ద్వారా లబ్ధి పొందడానికి ఏఏ డాక్యుమెంట్స్ సమర్పిం చాలి ఎక్కడ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని విషయాన్ని గర్భిణీ స్త్రీలకు వివరించారు.ఈ కార్యక్ర మంలో రౌతులపూడి సిహెచ్సి వైద్యులు,గైనిక్ డాక్టర్ సౌమ్య,ఐసిడిఎస్ సిబ్బంది ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు ఐసిడిఎస్ సూపర్వైజర్ మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 6 (ప్రజా జ్యోతి) :** స్వచ్ఛ సర్వేక్షన్ 2026లో భాగంగా బద్వేల్ మునిసిపల్ కమీషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి ఆదేశాల మేరకు బద్వేల్ మున్సిపాలిటీ సిద్దవటం రోడ్డులో ఉన్న రైతు బజార్ వద్ద వార్డు శానిటేషన్ ఢ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు పరిసరాలను శుభ్రం చేసి, సి.టి.యు నిర్వహణలో భాగంగా సి.టి.యు లను శుభ్రం చేశారు. రైతు బజార్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యాపారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో శానిటేషన్ మేస్త్రీలు, పబ్లిక్ హెల్త్ వర్కర్లు పాల్గొన్నారు.

# నషా ముక్త్ యువ ఫర్ విక్సిత్ భారత్ 5కే రన్ పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం మార్చి 06 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం ఎన్ఎస్ఎస్ జేఎన్టీయూ మరియు మై భారత్ అనంతపురం, యువజన వ్యవహారాలు ఢ క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న "నషా ముక్త్ యువ ఫర్ విక్సిత్ భారత్ -- 5కే రన్ (ఝఎ చీశ్ శీ ణతీబస్త్రం)" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యువతలో డ్రగ్స్ వినియోగంపై అవగాహన కల్పించడం మరియు నషా ముక్త్ అభియాన్ లక్ష్యాలను ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పడం కోసం ఈ 5కే రన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ రన్ ఈ నెల 8వ తేదీ (ఆదివారం) ఉదయం టవర్ క్లాక్ వద్ద ప్రారంభమై, సప్తగిరి సర్కిల్, ఐరన్ బ్రిడ్జ్, సంగమేశ్వర సర్కిల్, కలెక్టరేట్ మీదుగా జేఎన్టీయూ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు..ఈ పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 11,000 రూపాయలు, ద్వితీయ బహుమతి 7,000, తృతీయ బహుమతి 5,000 మరియు అదనంగా 5 మందికి 3,000 రూపాయల చొప్పున కన్సోలేషన్ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. యువత పెద్ద ఎత్తున పాల్గొని డ్రగ్స్ రహిత అనంతపురం -- డ్రగ్స్ రహిత భారత్ నిర్మాణానికి తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి.మమతా, మై భారత్ ప్రతినిధి బిసాతి భరత్, మై భారత్ ప్రోగ్రామ్ సూపర్వైజర్ జి.శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాతి జీవన్ కుమార్, కే. జయ మారుతి, అలాగే వాలంటీర్లు శేషాద్రి, అంబరీష్ బాబు పాల్గొన్నారు.

# శ్రీశైలంకు పాదయాత్రగా బయలుదేరిన భక్తులకు అన్నదానం



**హోళగుంద, మార్చ్ 6,ప్రజా జ్యోతి న్యూస్ –** శ్రీశైలంకు పాదయాత్రగా బయలుదేరిన భక్తులకు హోళగుంద మండల కేంద్రంలో పలు చోట్ల మండల కేంద్రానికి చెందిన భక్తుల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.మండల కేంద్రంలో భక్తుల ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కర్ణాటక నుండి పాదయాత్ర చేస్తూ వస్తున్న శ్రీశైలం యాత్రికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.అన్నదాన కార్యక్రమంతో పాటు అవసరమైన మందులు పంపిణీ చేశారు.కర్ణాటక ప్రాంతం నుండి శుక్రవారం సుమారు 500 మంది పాదయాత్రగా శ్రీశైలం బయలుదేరి వెళ్లారు.కర్ణాటక రాష్ట్ర భక్తులు వందల కిలోమీటర్ల నుండి ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ, భజనలు నిర్వహిస్తూ పాదయాత్ర చేస్తూ ఉగాది పర్వదినంలోపు శ్రీశైలం మహా క్షేత్రాన్నిచేరుకుంటారు.ఉగాది పర్వదినాన శ్రీశైలేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేయించి స్వామి అమ్మవార్లకు మొక్కులు,ముడుపులు చెల్లించుకుంటారు.

# ఏపి జేఏసీ బద్వేలు తాలూకా నూతన కమిటీ

## – చైర్మన్ గా టి.నరసింహారెడ్డి,కన్వీనర్‌గా మాదన విజయకుమార్ ఎన్నిక



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మార్చి 6 (ప్రజా జ్యోతి) :** ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి (ఏపీ జేఏసి) బద్వేలు తాలూకా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. శుక్రవారం సాయంత్రం బద్వేలులోని స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏపీ జేఏసీ సమావేశంలో తాలూకా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీ జెఏసి బద్వేలు తాలూకా చైర్మన్ గా టి.నరసింహారెడ్డి (ఏపీ ఎన్జీవో), కన్వీనర్ గా మాదన విజయకుమార్ (యుటిఎఫ్), ట్రెజరర్ గా వి.శివరామిరెడ్డి (ఏపీ ఎన్జీవో), కో–చైర్మన్లు గా పి.వి.కృష్ణారెడ్డి (ఎస్టీయూ), ఎ.పి.సంజీవరెడ్డి (పి.ఆర్.టి.యు), ఎస్.వెంకటేశ్వర్లు (మెడికల్ అండ్ హెల్త్), కె.బ్రహ్మయ్య (పెన్షనర్స్ అసోసియేషన్), కో–కన్వీనర్లుగా బి.వెంగయ్య (మెడికల్ అండ్ హెల్త్), ఎస్.జనార్ధన్(ఏపీఎస్ ఆర్టీసీ), వి.వెంకటేశ్వర్లు(రెవిన్యూ), టి.ఎన్.వి.ఆర్.క్రిష్ణ శర్మ (పంచాయతీరాజ్) ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సి.బ్రహ్మానందరెడ్డి (సచివాలయ ఉద్యోగులు) సి.కౌసర్ జహాన్ (సచివాలయం) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ టి.నరసింహారెడ్డి, కన్వీనర్ మాదన విజయ కుమార్ లు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో పాలకవర్గాలు ఘోరంగా విఫలమవుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. పిఆర్సీ కాల వ్యవధి ముగిసి మూడేళ్లవుతున్నా నూతన పిఆర్సీని ఏర్పాటు చేయకుండా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు





వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలలో కేవలం 9000 కోట్లు మాత్రమే చెల్లించారని, ఇంకా చెల్లించాల్సిన 35 వేల కోట్ల బకాయిల చెల్లింపులపై స్పష్టత లేదన్నారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా ఇచ్చే కరువు భత్యాన్ని సైతం సకాలంలో విడుదల చేయడం లేదని ఆరోపించారు. మూడు విడతల కరువు భత్యాన్ని సైతం పెండింగ్లో ఉంచడం దారుణమన్నారు. ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీ హామీగానే మిగిలిపోయిందన్నారు. గత ప్రభుత్వ విధానాలనే కూటమి ప్రభుత్వం సైతం కొనసాగిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి పెద్దలు ఇచ్చిన హామీని దృష్టిలో పెట్టుకొని తక్షణమే 12వ పిఆర్సీని ఏర్పాటు చేయాలని, పిఆర్సీ అమలయ్యే వరకు 29 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం స్పందించకపోతే ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాలకు సన్నద్ధమవుతామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## పోలీసుల సేవలు, విధులు, సాంకేతికపై విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ఎస్సై టి రామకృష్ణ





**తాళ్లపూడి, మార్చి 6, ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి పోలీస్ స్టేషన్ నందు శుక్రవారం మాంటిస్సోరి స్కూలు విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై టి రామకృష్ణ విద్యార్థులకు పోలీసు శాఖ పనితీరు, సి ఈ ఆర్ ద్వారా ఫోన్ రికవరీ వంటి ఆధునిక సాంకేతికలపై వివరించారు. పోలీస్ స్టేషన్ వ్యవస్థ ప్రక్రియ, మహిళల భద్రత112 కి కాల్ చేయు విధానంపై వివరించి బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసే విధానం మరియు విచారణ చేపట్టు పలు అంశాలు మరియు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు . ఎవరైనా అత్యవసర పరిస్థితుల్లో ఉంటే 112 కి కాల్ చేయవచ్చునని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు పాత్ర వివరించడం ద్వారా విద్యార్థుల్లో ఎస్సై స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# జనసైనికులారా నేడే మీ ఉద్యమ సభ్యత్వాన్ని నమోదు చేసుకోండి...

## గుర్తింపు ౨ నాయకత్వం ౨ భద్రత 3 ఉద్యమి సభ్యత్వ లక్ష్యం

## మంత్రాలయం నియోజవర్గ జనసేన పార్టీ నాయకులు, సభ్యత్వ నమోదు సాధక్ కర్త జిలకర గణేష్



**పెద్దకడబూరు మార్చ్ 6 ( ప్రజా జ్యోతి ) :** పెద్దకడబురు మండల కేంద్రంలో స్థానిక విలేకరుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు, క్రియాశీలక సభ్యత్వ నమోదు సాధక్ కర్త జిలకర గణేష్ మాట్లాడుతూ మంత్రాలయం తాలుకా లో ఉన్న పెద్దకడబురు, కౌతాళం, కోసిగి, మంత్రాలయం మండలాల్లోని, వివిధ గ్రామాల్లోని జనసైనికులు తప్పకుండా మీ జీవిత భద్రత కోసం, మీ కుటుంబ సభ్యుల భవిష్యత్తుకు నేడే, ధయచేసి మీ జనసేన పార్టీ ఉద్యమ సభ్యత్వ నమోదు చేసుకుని, మన జనసేనాధినేత, డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయ సాధనలో భాగస్వామ్యులు కావాలని, మీ విలువైన సభ్యత్వ నమోదు, వివరాల కొరకు “8096684366” నెంబర్ ను తప్పకుండా సంప్రదించాలని కోరారు. ఉద్యమి సభ్యత్వం వల్ల పార్టీ గుర్తింపు, సమాజంలో నాయకత్వం, కుటుంబంలో భద్రత, ఈ 3కూడా ఒక ఉద్యమి సభ్యత్వం వల్ల మీకు లభిస్తుందని అన్నారు. క్షేత్రస్థాయిలో కష్టపడే జనసైనికులకు గుర్తింపు ఇస్తూ, వారికి నాయకత్వ బాధ్యతలను అప్పగిస్తూ, వారి జీవితానికి భద్రత కల్పించనున్న ఉద్యమి సభ్యత్వం జనసేన ఉద్యమి సభ్యత్వం తీసుకున్న వారికి మాత్రమే నాయకత్వ బాధ్యతలు ఉంటాయని, అలాగే **జనసేన ఉద్యమి సభ్యత్వంతో పాటుగా అందిస్తున్న బీమా పూర్తి వివరాలు:**

1. ప్రమాదవశాత్తూ మరణం సంభవిస్తే ?5 లక్షల బీమా వర్తిస్తుంది
2. ప్రమాదవశాత్తూ రెండు కళ్ళు లేదా చేతులు లేదా కాళ్ళు కోల్పోయినా, లేదా ఒక కన్నుతో పాటు ఒక చేయి లేదా కాలు కోల్పోయిన పరిస్థితుల్లో ?5 లక్షల బీమా వర్తిస్తుంది
3. ప్రమాదవశాత్తూ ఒక కన్ను లేదా ఒక చెయ్యి లేదా ఒక కాలు కోల్పోయినట్లయితే ?2.5 లక్షల వరకు బీమా వర్తిస్తుంది
4. ప్రమాదవశాత్తూ పూర్తి వైకల్యం కలిగిన పక్షంలో ?5 లక్షల ప్రమాద బీమా అందించబడుతుంది.

అని పేర్కొన్నారు.

# పారిశుద్ధ్య పనులు చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శులు



**రుద్రవరం మార్చి 06 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మేజర్ పంచాయతీ లో పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు ఇన్చార్జి కార్యదర్శి రామకృష్ణ కార్యదర్శి సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ రుద్రవరంలోని మెయిన్ బజార్లో ఉన్న ఫారెస్ట్ బంగ్లా వెళ్లే రస్తాలో అలాగే అప్పనపల్లి వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న చెత్తను తొలగించారు. ఫారెస్ట్ బంగ్లా వెళ్లే రస్తాలో ఉన్న గుంతలో పూడిక తీయించి వాటిని గ్రామ వెలుపలకు మళ్లించినట్లు కార్యదర్శి తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్య పనుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ప్రజలు కూడా పంచాయతీ అధికారులకు సహకరించి చెత్త చెదారము ను డస్ట్ పిన్నులలో వెయ్యాలన్నారు. పారిశుద్ధ పనుల్లో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రుద్రవరం లో మినరల్ వాటర్ ప్లాంట్లను తనిఖీ చేసిన తహసీల్దార్



**రుద్రవరం మార్చి 06 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండలం కేంద్రంలోని ఆళ్లగడ్డ రోడ్డులో ఉన్న వెంకటేశ్వర మినరల్ వాటర్ ప్లాంట్, శివాలయం దగ్గర గల జంబులమ్మ మినరల్ వాటర్ ప్లాంట్ మరియు ఫారెస్ట్ ఆఫీస్ దగ్గర గల జి.పి. మినరల్ వాటర్ ప్లాంట్లను ఎంఆర్ఓ ధోని ఆల్ఫ్రెడ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఆయనతో పాటు గ్రామ వీఆర్వో సంజీవరెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఆర్ఓ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న నీటి శుద్ధి విషయంలో ప్లాంట్ యజమానులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్లాంట్లలో ఫిల్టర్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, నీటిలోని టిడిఎస్ స్థాయిని ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాల మేరకు నిర్వహించాలని ఆదేశించారు. ప్లాంట్ ఆవరణను అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి క్యాన్లను కడిగే విషయంలో అశ్రద్ధ వహించకూడదని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని యజమానులను హెచ్చరిస్తూ, ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందించాలని ఆయన కోరారు.

# అల్లు వారి వివాహ వేడుకలో మంత్రి కొలుసు, కదిరి కుటుంబ సభ్యులు



**కనిగిరి మార్చి 6 ప్రజాజ్యోతి :** కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు గారి సోదరి అల్లు తనూజ, శ్రీనివాస్ గారి కుమారుడు అల్లు గిరి వెంకటేష్,తేజస్వీ ల వివాహ వేడుక గురువారం రాత్రి విజయవాడ లో వైభవం గా జరిగింది. ఈ వివాహ వేడుకలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్ధసారధి గారు,మాజీ యంపి బొత్స ఝాన్సీ గారు,కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు, ఎమ్మెల్యే లు బొండ ఉమామహేశ్వర రావు, బోడె ప్రసాద్, వర్ల కుమార్ రాజా, గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కదిరి ప్రకాశ్ రావు, కదిరి పార్ధసారధి, కదిరి బాలకృష్ణ, ఆప్టా వ్యవస్థాపక అధ్యక్షులు చందు శ్రీనివాస్,రక్షిత ఫార్మసి కంపెనీ అధినేత చందన రామేశ్వర రావు, సుంకరి వెంకటాద్రి,కదిరి పిచ్చయ్య, కదిరి రమణయ్య,కదిరి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## బొత్స గారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కదిరి



**కనిగిరి మార్చి 6 ప్రజాజ్యోతి :** శాసన మండలి ప్రతిపక్ష నేత ,మాజీ మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ గారు ఇటీవల అస్వస్థత కు గురై హైదరాబాద్ లో చికిత్స చేయుంచు కొని విజయవాడకు చేరుకున్నారు .విషయం తెలుసుకున్న కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు బొత్స నివాస గృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రివర్యులు అంబటి రాంబాబు, చెల్లుబోయిన వేణుగోపాల్, తదితరులు ఉన్నారు.

# సొంత వైద్యం ప్రమాదకరం

## – మలేరియా సబ్ యూనిట్ అధికారి టి. నరసింహ రెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 6 (ప్రజా జ్యోతి) :** వైద్యుని అనుమతి లేకుండా సొంతంగా మందులు తీసుకోవడం ప్రమాదకరమని, మలేరియా సబ్ యూనిట్ అధికారి టి. నరసింహారెడ్డి అన్నారు. బద్వేల్ మండలంలో పాపిరెడ్డి పల్లెలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. వైద్య సిబ్బంది ఫీవర్, లార్వా, ఇంటింటి సర్వే నిర్వహించి, లార్వా ఉన్నచోట నీటిని పడవేయించి , తొట్లు, డ్రమ్ములు, కూలర్లు, ఫ్రిజ్జులు శుభ్రంగా పెట్టుకోవాలని సూచించారు. దోమల నివారణ చర్యలు తీసుకోవాలంటూ, వీధులలో ర్యాలీని నిర్వహించారు. దోమల నివారణ చర్యలు ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. మినరల్ వాటర్ త్రాగకుండా ఉన్న నీటిని కాచి ,వడగట్టి త్రాగడం వలన ఆరోగ్యకరమన్నారు. 104, 108 ,విలేజ్ హెల్త్ క్లినిక్లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, వాటి ద్వారా ప్రజలు మెరుగైన చికిత్స పొందాలన్నారు. ప్రజలు సుదూర ప్రాంతాలకు పోకుండా, అవసరం ఉన్నచోట మెడికల్ క్యాంపు నిర్వహించి, వారికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందేటట్లు చేస్తున్నామన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో పోయి వేల రూపాయలను పోగొట్టుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, ఏఎన్ఎంలు వాణి, మహాలక్ష్మి, వైద్య సిబ్బంది వెంకటలక్ష్మి, కామాక్షి లు పాల్గొన్నారు.

# అక్షరాంధ్ర పరీక్షలకు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ హాజరయ్యేలా చూడాలి

## ఎంపీడీవో ఎస్ వేణుగోపాల్ రెడ్డి



**తాళ్లపూడి ,మార్చి 6, ప్రజాజ్యోతి న్యూస్ :** నిరక్షరాస్యతను నిర్మూలించి సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే అక్షరాంధ్ర లక్ష్యమని తాళ్లపూడి ఎంపీడీవో ఎస్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి ఆర్ డి ఏ, డ్వామా, మెప్మా శాఖల ద్వారా నిరక్షరాస్యులను గుర్తించి ప్రభుత్వం గుర్తించినవాలంటరీ టీచర్లు అధ్యాపకులుగా బోధన ప్రక్రియ అనగా చదవడం రాయడం పై అవగాహన కల్పించి అవసరమైన పాఠ్యపుస్తకాలు వర్క్ షీట్లు అందించడం జరిగిందన్నారు. బోధన ప్రక్రియ అనంతరం వాళ్లలో ఉన్న సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు ఈనెల 15వ తేదీన మండల పరిధిలో ఎంపిక చేసిన పాఠశాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలకు హాజరయ్యే వారికి అవసరమైన మెటీరియల్ ను అందిస్తామన్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ప్రభుత్వం ద్వారా సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలకు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరు పరీక్షలకు హాజరయ్యేలా చూడాలన్నారు. అనంతరం భారత్ జి–రామ్ జి పారదర్శక చెల్లింపులు పై అవగాహన కల్పించేలా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమాదేవి, ఏపీఎం మంగామణి, వాలంటరీ బోధకులు, డ్వాక్రా సిఏలు, తదితరులు పాల్గొన్నారు

# ముస్లింలకు ఇఫ్తార్ విందు





**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి మార్చి = 6 :** కోవెలకుంట్ల మండల పరదిలోని కంపమల్ల గ్రామంలో రంజాన్ మాసాని పురస్కరించుకొని శుక్రవారం గ్రామంలో బోరెడ్డి గారి సూరావిష్ణురెడ్డి బోరెడ్డి గారి సూరా విజయ్ కుమార్ రెడ్డి మసీదులో ముస్లీలకు ఇ ఫ్తార్ విందు ఇచ్చారు బోరెడ్డి గారి వంసంస్తులు సూరా విష్ణు రెడ్డి సూరా విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతు ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లీలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ద్వారా పుణ్యం లబిస్తుందని సుమారు 100 మంది ముస్లీలు విందులో పాల్గోన్నారు

ఈ సందర్బంగా వారు మాట్లాడుతు

**గడిచిన రోజులకు కృతజ్ఞత:** అల్లాహ్ దయతో మొదటి పది రోజులు ఉపవాసాలు, ప్రార్థనలతో ప్రశాంతంగా గడిచాయి. ఇందుకు మనం దేవునికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి.

**మగ్ఫిరత్ ప్రాముఖ్యత:** రెండో పది రోజులు మన పాపాలకు పశ్చాత్తాపం చెంది, అల్లాహ్ నుండి క్షమను పొందే సమయం. ప్రతి ఒక్కరూ ఈ పది రోజులను వృధా చేయకుండా 'అస్తగ్ఫార్' (క్షమాపణ వేడుకోవడం) ఎక్కువగా చదవాలి.

**మిగిలిన రోజులపై ఏకాగ్రత:** రంజాన్ సగం గడిచిపోయిందని నిర్లక్ష్యం వహించకూడదు. మిగిలి ఉన్న రోజుల్లో నమాజులు, ఖురాన్ పఠనం మరియు దానధర్మాలను (జకాత్, సదకా) మరింత ఉత్సాహంగా నిర్వహించాలి.

**క్రమశిక్షణ:** సమాజంలో శాంతిని నెలకొల్పుతూ, ఇతరులకు సహాయపడుతూ పవిత్ర మాసపు విలువలను కాపాడాలని ఆయన కోరారు.

చివరగా, అల్లాహ్ మనందరి ఉపవాసాలను, ప్రార్థనలను స్వీకరించి, మన పాపాలను క్షమించి, ఇహపర లోకాల్లో విజయాన్ని ప్రసాదించాలని వారు మనసార కోరు కుంట్టుతెలియజేశారు ఈ కార్యక్రమంలో దుదేకుల రాముడు దస్తగిరి .ఉశేనిభాష.మాభాష .తదితరులు పాల్గోన్నారు

# ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా నియమితులైన బత్తుల నానాజీ, కేబుల్ రాజుకు కంబాల అభినందనలు



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 6::** తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం గోకవరం గ్రామానికి చెందిన బత్తుల నరసింహ రావు (నానాజీ), బరకటి అనిల్ కుమార్ (కేబుల్ రాజు ) భారతీయ జనతాపార్టీ కాకినాడ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా నియమితులయ్యారు. వారిని విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గురువారం రాత్రి గోకవరం సీఎండీ లే అవుట్ వద్ద శాలువాకప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. బత్తుల నానాజీ, కేబుల్ రాజులకు భారతీయ జనతా పార్టీలో ఈ అవకాశం కల్పించిన భారతీయ జనతా పార్టీ అధిష్టానానికి, రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, రాజమండ్రి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల కృష్ణ వర్మకి ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు గారు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, దోసపాటి సుబ్బారావు, తాటికొండ సురేష్, సుజాత, దేశాల నరేష్, కందికట్ల మూర్తి, నెల్లి శ్రీను, అధిశేషు, త్రిమూర్తులు, గని రాజు, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

# చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు




**చింతకొమ్మదిన్నె । ప్రజాజ్యోతి ప్రతినిధి శ్రీరామ్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విష్ణు విద్యా మందిర్ హైస్కూల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయురాలు పుష్పలత పాల్గొన్నారు.ఈ సందర్భంగా సి.ఐ బాల మద్దిలేటి, ఎస్.ఐ శ్రీనివాసులు రెడ్డి విద్యార్థులకు మహిళల హక్కులు, భద్రత మరియు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రపై అవగాహన కల్పించారు. అలాగే మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తరపున కానిస్టేబుల్ శివ పరవతమ్మ పాల్గొని విద్యార్థులకు మహిళా భద్రత, సైబర్ నేరాలపై జాగ్రత్తలు మరియు చట్టపరమైన అంశాలపై సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మహిళల గౌరవం, సమాన హక్కులపై సందేశాలు తెలియజేశారు.

# సురక్షితమైన మాతృత్వం,పి ఎం ఎం వి వై పథకాలపై అవగాహన కార్యక్రమం



**కనిగిరి మార్చి 6 ప్రజాజ్యోతి :** మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆరోగ్య శాఖ సహకారంతో మహిళా అబి వృద్ధి శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్, ఆధ్వర్యంలో కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణ కోసం సురక్షితమైన మాతృత్వం,ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సి.డి.పి.ఓ సరోజినీ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు గర్భధారణ సమయంలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, పోషకాహారం తీసుకోవడం, ఐరన్ మరియు కాల్షియం మాత్రలు వినియోగిం చడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.ఆరోగ్యకరమైన జీవనశైలితో సురక్షితమైన మాతృత్వం ప్రారంభమవుతుందని అన్నారు.గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకం ద్వారా గర్భిణీ స్త్రీలకు ఆర్థిక సహాయం అందు తుందని, అంగన్‌వాడీ కేంద్రాల్లో నమో దు చేసుకుని ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ పథకం గర్భిణీ మరియు పాలిచ్చే తల్లు లకు మెరుగైన ఆరోగ్యం, పో షకాహారం మరియు వేతన నష్ట పరిహారం కోసం మొదటి బిడ్డకు 5,000, రెండవ బిడ్డకు ఆడపిల్ల అయితే 6,000 వరకు ఆర్థిక సహాయం అందు తుందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఎ.ఎన్.ఎం ఎన్ రూత్ కుమారి గర్భిణీలకు ఆరోగ్య జాగ్రత్తలు, టీకాల ప్రాముఖ్యతపై వివరించారు.కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్లు పార్వతి,మల్లేశ్వరి, ధనలక్ష్మి,తల్లిదండ్రులు,బాలింతలు గర్భిణీ స్త్రీలు,ఎ ఎన్ ఎం లు,అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు,స్థానికులు పాల్గొన్నారు.

# పొల్లుగారిపల్లిలో 'విజిబుల్ పోలీసింగ్'

-- ప్రజల భద్రతకు భరోసా

-- సి.కె.దిన్నె సి.ఐ బాల మద్దిలేటి, ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి

**చింతకొమ్మదిన్నె । ప్రజాజ్యోతి ప్రతినిధి:** శ్రీరామ్వై.ఎస్.ఆర్ కడప జిల్లాలో ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా, కట్టుదిట్టంగా మరియు నిరంతరంగా అమలు చేస్తున్నట్లు సి.కె.దిన్నె సి.ఐ బాల మద్దిలేటి, ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.షెల్కే నచికేత్ వి శ్వనాథ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు చింతకొమ్మదిన్నె మం డ లం పరిధిలోని పొల్లుగారిపల్లి గ్రామంలో 'విజిబుల్ పోలీ సిం గ్' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. నేరాలకు ముం దస్తు నియంత్రణతో పాటు ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొ ందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

**నేర నియంత్రణపై కఠిన చర్యలు**

గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గంజాయి సహా నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణా, అసాంఘిక



కార్యకలాపాలు, నేర ప్రవృత్తులు కలిగిన వ్యక్తులపై గట్టి నిఘా కొనసాగిస్తున్నామని చెప్పారు.

నేరాలకు తావులేని ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రత్యేక బృందాలతో నిరంతర గస్తీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

**సైబర్ నేరాలపై అవగాహన**

రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. తెలియని లింకులను క్లిక్ చేయరాదని, ఓటీపీలు, బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌వర్డులు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ పంచుకోరాదని అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

**విద్యపై కూడా సూచనలు**

గ్రామంలో చిన్నపిల్లలు స్కూల్ మానేసి ఉండకూడదని, 6 సంవత్సరాలు నిండిన ప్రతి బాలబాలిక తప్పనిసరిగా పాఠశాలలో చదవాలని గ్రామ ప్రజలకు పోలీసులు సూచించారు.

**రోడ్డు భద్రతపై హెచ్చరికలు**

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించాలని సూచించారు.మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్నా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అంతేకాకుండా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి పోలీసులు కృషి చేస్తున్నారని తెలిపారు.

# డిజిటల్ విధానంలో జనగణన--2026: అధికారులకు మూడు రోజుల శిక్షణ ప్రారంభం



**బాపట్ల మార్చి 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జనగణన--2026 కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట సూచించారు. జనగణన నిర్వహణపై ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం బాపట్ల కలెక్టరేట్‌లో ప్రారంభమైంది.ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట మాట్లాడుతూ, జనగణన ప్రక్రియ దేశ అభివృద్ధికి ఎంతో కీలకమని తెలిపారు. జిల్లాలో జనగణన పనులు పక్కాగా జరిగేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. మే నెల నుంచి జనగణన ప్రారంభం కానుందని తెలిపారు. కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయడానికి జిల్లాలో 13 మంది జిల్లా స్థాయి అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.మొదటి దశలో ఆర్డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలకు శిక్షణ ఇస్తున్నామని, తదుపరి దశలో ఉప తహసిల్దార్లు, సహాయ గణాంకాల అధికారులు, సీనియర్ సహాయకులకు కూడా శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.జనగణన సంయుక్త సంచాలకులు ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మే 1 నుంచి జనగణన ప్రక్రియ ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈసారి జనగణన పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది కూడా జనగణనలో పాల్గొంటారని తెలిపారు.భవనాలను గుర్తించడం, ప్రతి భవనానికి ప్రత్యేక సంఖ్య కేటాయించడం, సంబంధిత వివరాలను ప్రత్యేక మొబైల్ యాప్‌ల ద్వారా నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. జనగణన ప్రక్రియలో ఖచ్చితత్వం కోసం ప్రభుత్వం అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ జి. గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# పెసెంట్టును పరామర్శించిన. కాటసాని



**బనగానపల్లె ప్రజా జ్యోతి. మార్చి = 6 :** బనగానపల్లె నియోజకవర్గంఅవుకు మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన బనగానపల్లె నియోజకవర్గ వైఎస్సార్సీపీ పార్టీ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లం సుబ్రమణ్యం గారి తల్లి తల్లం సరస్వతమ్మ గారి ఆరోగ్యం సరిగలేదన్న విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొన్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు ఈకార్యక్రమంలోసిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, కునుకుంట్ల రామన్న,మెట్టుపల్లి ఈశ్వరరెడ్డి, మద్దయ్య తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటికీ సిపిఐ







**బనగానపల్లె. ప్రజా జ్యోతి. మార్చి = 6 :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఇంటింటికి సిపిఐ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈరోజు బనగానపల్లె పట్టణంలో కొండపేటలో కరపత్రాలు పంచుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజల కోసం నిరంతరం పోరాడే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజలతోనే ఉండే పార్టీ సిపిఐ ప్రజలు ఇచ్చే చిన్న చిన్న విరాళాలే పార్టీ ఉద్యమాలకు పునాది అని వివరిస్తూ విరాళాలు సేకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి ఎర్రి స్వామి మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు ఎల్లేశ్వరి స్వరూప సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

# వివాహ శుభకార్యానికి హాజరైన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి



**ప్రజా జ్యోతి న్యూస్ మార్చి 6 రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-**ముడిండ్ల వెంకటేసులుపి.సిద్దరాంపురం గ్రామంఆత్మకూరుమండలంలోపి.సిద్దరాంపురం గ్రామం ఆత్మకూరుమండలంశ్రీ కనకదాస కళ్యాణ మండపములో మరియు , శ్రీ బ్యాళ్ళ రమేష్చీకల గురికి గ్రామం స్వగృహం లో విడపనకల్లు మండలం లో జరిగినది. వీరి వివాహ శుభ కార్యక్రమకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఉరవకొండ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వై విశ్వేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వీరన్న వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## దేవదుర్గ కోటను సందర్శించిన పాలేకర్ సంక్షేమ సంఘం నాయకులు



**మార్చి 6 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు** :-కర్ణాటక రాష్ట్రంలో రాయచూరు నుండి బీజాపూర్ కు వెళ్లే రహదారి లో 60 ఖవీ దూర పరిధిలో కృష్ణా నది ఒడ్డున నిర్మించిన దేవ దుర్గ సంస్థానం. శత్రు దుర్భేద్యంగా దేవ దుర్గ కోట ను నిర్మించి వందలాది సంవత్సరాలు పాలించిన వంశస్తులు శ్రీ రాజా చంద్ర హస్ నాయక కుటుంబం . ఉరవకొండ నియోజకవర్గము ,వజ్రకరూర్ మండలం శ్రీ సుదర్శన్ నాయుడు అన్నగారు జశీ బ్రదర్స్ తోడు అల్లుడు గార్లు.ప్రస్తుతం వీరి కుటుంబ అద్వర్యం లో ఉన్న కోట 35 -40 అడుగులు ఎత్తు బలమైన రాతి గోడల తో నిర్మించిన పురాతనమైన దేవ దుర్గ్ కోట నెఖఅస్త్ర ప్యాలస్ ను సందర్శించి న సోదరులు శ్రీ సుదర్శన్ నాయుడు అన్న గారు,డాక్టర్ శ్రీ అరవింద్ సర్ గారు, సర్పంచ్ శ్రీ అమరనాథ్ అన్న గారు, గుంతకల్ సంఘము సెక్రటరీ శ్రీ త్రిభువన్ రాజు గారు తదితరులు పాల్గొన్నారు.

## నషా ముక్త్ యువ ఫర్ విక్సిత్ భారత్ 5కే రన్ పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**(ప్రజా జ్యోతి అనంతపురం జిల్లా ప్రతినిధి మార్చి 06)** : అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం ఎన్ఎస్ఎస్ జేఎన్టీయూ మరియు మై భారత్ అనంతపురం, యువజన వ్యవహారాలు ఽ క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న "నషా ముక్త్ యువ ఫర్ విక్సిత్ భారత్ -- 5కే రన్ (ఙఖఎ చీశ్ శీ ణతీబస్త్రం)" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యువతలో డ్రగ్స్ వినియోగంపై అవగాహన కల్పించడం మరియు నషా ముక్త్ అభియాన్ లక్ష్యాలను ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పడం కోసం ఈ 5కే రన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ రన్ ఈ నెల 8వ తేదీ (ఆదివారం) ఉదయం టవర్ క్లాక్ వద్ద ప్రారంభమై, సప్తగిరి సర్కిల్, ఐరన్ బ్రిడ్జ్, సంగమేశ్వర సర్కిల్, కలెక్టరేట్ మీదుగా జేఎన్టీయూ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు..ఈ పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 11,000 రూపాయలు, ద్వితీయ బహుమతి 7,000, తృతీయ బహుమతి 5,000 మరియు అదనంగా 5 మందికి 3,000 రూపాయల చొప్పున కన్సోలేషన్ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. యువత పెద్ద ఎత్తున పాల్గొని డ్రగ్స్ రహిత అనంతపురం -- డ్రగ్స్ రహిత భారత్ నిర్మాణానికి తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి.మమతా, మై భారత్ ప్రతినిధి బిసాతి భరత్, మై భారత్ ప్రోగ్రామ్ సూపర్వైజర్ జి.శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాతి జీవన్ కుమార్, కే. జయ మారుతి, అలాగే వాలంటీర్లు శేషాద్రి, అంబరీష్ బాబు పాల్గొన్నారు.

## మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**మార్చి 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్** : శుక్రవారం స్థానిక ఎస్సార్ ఫంక్షన్ హాల్ నందు మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రొద్దుటూరు ముస్లిం సోదర, సోదరీమణులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో ప్రతి ఒక్కరూ మత సామరస్యం పాటిస్తూ సోదరభావంతో మెలగాలని, శాంతియుత వాతావరణంలో వుండాలని సూచించారు. అనంతరం వన్ టౌన్ సిఐ టి.వి. కొండారెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, ముస్లిం సోదరులు ఈ మాసంలో ఎంతోనిష్టగా ఉపవాస దీక్షలు నిర్వహించి అల్లాహ్ పై భక్తి విశ్వాసాలు నిరూపించుకుంటారని వివరించారు. ముస్లిం సోదరులు పూర్వీకుల ఆచారాలను భావితరాలకు అందించాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను పరిగణలోకి తీసుకోకుండా మత సామరస్యమతో మెలగాలని సూచించారు. అనంతరం వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్ మాట్లాడుతూ రంజాన్ మాసం లో రోజా వుండటం వలన దేవునిపై భక్తి, విశ్వాసాలు, పేదల కష్టాలు తెలుస్తాయన్నారు. కావున ప్రతి ముస్లిం సోదరుడు రంజాన్ మాసంలో ఇతరులకు సహాయం చేయాలని సూచించారు. అనంతరం పాల్గొన్న అతిథులకు పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, రాయలసీమ ఇంచార్జ్ ఆయూబ్ ఖాన్, కడప జిల్లా ఇంచార్జ్ జాకీర్ ఉమ్రి, ప్రొద్దుటూరు ఇంచార్జ్ హుస్సేన్ బాష, సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ఐ లోకేష్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కంబదూరు ముస్లిం మైనారిటీ సోదరులు..



**కంబదూరు మార్చి6(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** : కంబదూరు మండల ఎస్ఐ గా పనిచేస్తున్న లోకేష్ కుమార్, జన్మదిన శుభ సందర్భంగా కంబదూరు ముస్లిం మైనారిటీ సోదరులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ లోకేష్ కుమార్, ను కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ రఫీ,అల్లా బకాష్, గోల్డ్ రఫీ, టీ నజీర్, యూసుఫ్ మౌలానా, స్కిన్ షేక్షావలి, జైనుల్లా, తదితర ముస్లిం సోదరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు..

# అనంతపురంలో పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమం

### జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు ఓపెన్ హౌస్ నిర్వహించి పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాధనాలపై విద్యార్థులకు అవగాహన

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా చేపట్టిన ఈకార్యక్రమానికి విద్యార్థుల నుండీ మంచి స్పందన



**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 06)** : అనంతపురం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని షాదీఖానాలో శుక్రవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమానికి నగరంలోని పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పోలీస్ శాఖ తమ దైనందిన విధుల్లో ఉపయోగించే వివిధ రకాల ఆయుధాలు, రక్షణ పరికరాలు, సాంకేతిక సాధనాలు ప్రదర్శనలో ఉంచారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా ఆధ్వర్యంలో శిక్షణ పొందిన పోలీస్ సిబ్బంది ప్రతి ఆయుధం యొక్క వినియోగం, పని విధానం, భద్రతా నియమాలు గురించి విద్యార్థులకు మరియు సందర్శకులకు వివరంగా తెలియజేశారు. పోలీసులు తమ విధుల్లో వినియోగించే ఆయుధాలు, సాధనాలు మరియు సాంకేతిక పరికరాల గురించి విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ సందర్భంలో ఏ ఆయుధాన్ని వినియోగిస్తారు, వాటి ప్రత్యేకతలు ఏమిటి అనే విషయాలను కూడా వివరించారు.ప్రదర్శనలో .22 రైఫిల్, .410 మస్కెట్, .303 రైఫిల్, 7.62 ఎం.ఎం ౫ా=, ఏకే-47, 5.56 ఎం.ఎం ఇన్సాస్ రైఫిల్, 9 ఎం.ఎం కార్బైన్, .38 రివాల్వర్, 9 ఎం.ఎం పిస్టల్, 9 ఎం.ఎం గ్లాక్, వి.ఎల్ పిస్టల్, 12 బోర్ పంప్ యాక్షన్ గన్, ఎల్.ఎం.జి, 51 ఎం.ఎం మోర్టార్, హెచ్.ఇ 36 గ్రనేడ్, యాంటీ రయట్ గన్స్, గ్యాస్ గన్ వంటి ఆయుధాలతో పాటు బాడీ ప్రొటెక్టర్లు, ఫైబర్ లాఠీలు, హెల్మెట్లు, స్టోన్ గార్డులు, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు (హెవీ, మీడియం, లైట్) వంటి రక్షణ పరికరాలు కూడా ప్రదర్శించారు.అదేవిధంగా డే మరియు నైట్ విజన్ బైనాక్యులర్లు, జి.పి.ఎస్ పరికరాలు, మెగాఫోన్లు, లెటర్ బాంబ్ డిటెక్టర్లు, డీఎస్ఎమ్‌డీ, హెచ్‌హెచ్ఎమ్‌డీ, ఎన్ఎల్‌జెడీ, నార్కో డిటెక్షన్ కిట్లు, బాంబ్ బ్లాంకెట్లు, బాంబ్ షీల్డ్‌లు, ఎక్స్‌ప్లోసివ్ డిటెక్టర్లు, యూవీ లైట్లు, క్లూస్ టీం ఉపయోగించే ఫుట్ ప్రింట్ లిఫ్టర్లు వంటి ఫోరెన్సిక్ పరికరాలను కూడా ప్రదర్శించారు. ఆధునిక సాంకేతిక పరికరాలుగా టెథర్డ్ డ్రోన్‌లు, డ్రోన్ కెమెరాలు, బాడీ వోర్న్ కెమెరాలు, నెట్‌వర్క్ కెమెరాలు, సిమ్ బేస్డ్ కెమెరాలు, ఫిన్స్ (ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్‌వర్క్ సిస్టమ్), డీఎఫ్ఐడీ వంటి డిజిటల్ పరికరాలు కూడా విద్యార్థులకు చూపించారు. పోలీస్ డాగ్ స్క్వాడ్‌ను కూడా ప్రదర్శనలో ఉంచి వాటి పనితీరును వివరించారు. అంతేకాకుండా... సైబర్ సురక్ష వాహనంపై వివిధ రకాల సైబర్ నేరాలు, వాటి దుష్ప్రభావాలు మరియు సైబర్ నేరాల అడ్డుకట్ట కోసం ఎలాంటి జాగ్రత్తలు చేపట్టాలో వీడియోలు చూపించారు. మహిళల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ వినియోగం, శక్తి బృందాల సేవలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర రెడ్డి, ఆర్.ఐ పవన్ కుమార్, మహిళా విభాగం సి.ఐ వెంకటేశ్వర్లు మరియు నగరంలోని పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణ కేంద్రాల్లో 2 సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇచ్చిన హామీ ఎక్కడ




**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మార్చి 6 (ప్రజా జ్యోతి)** : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కొక్క హౌసింగ్ బిల్డింగ్ కు లక్ష 80వేల రూపాయలు ఎప్పుడు చెల్లిస్తారు బద్వేల్ పట్టణంలో 35 వార్డ్ లల్లో 20 వేలకు పైబడి బాడుగ ఇళ్లల్లో వున్నారని వారందరికీ ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయాలి కూటమి ప్రభుత్వం అర్బుటపు ప్రకటనలు మాని ధరకాస్తూ చేసుకున్న వారందరికీ ఈ నెల 25 వ తేదీ లోపు పట్టణ కేంద్రాల్లో 2 సెంట్లు గ్రామీణ కేద్రంలో 3 సెంట్లు ఇవ్వక పోతే ఆ 20 వేల మందితో మరో భూపోరాటం తప్పదని సిపిఐ యమ్ యల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటి మెంబర్ ఎస్, చంద్రశేఖర్ హెచ్చరించారు. రాష్ట్రం లో చంద్రబాబు నాయుడు గారి కూటమి ప్రభుత్వం అర్భటపు ప్రకటనలు మాని మొదటి క్యాబినెట్ సమావేశంలో మీరు చెప్పిన విదంగా పట్టణ కేంద్రాలల్లో 2 సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఏ ఒక్కరికి అయినా ఇచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల ఆధ్వర్యంలో గృహ నిర్మాణానికి నాలుగు లక్షల 80 వేళల్లో ఒక్కరూపాయి అయినా ఇచ్చారని సిపిఐ యమ్ యల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటి మెంబర్ ఎస్, చంద్రశేఖర్ ప్రశ్నించారు శుక్రవారం స్థానిక భగత్ సింగ్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు బి అనిల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ బద్వేలు పట్టణం లోని 35 వార్డ్ లల్లో సుమారు 20 వేల మంది బాడుగ కు వున్నారని వీరందరికి ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేసి ఒక్కొక్క గృహానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మీరు చెప్పినట్టు 4 లక్షల 80 వేలు ఇవ్వాలని ఇప్పటికే గత ప్రభుత్వం లో జగనన్న కాలనీల పేరుతో నిర్మాణంలో వున్న సిద్దమ్మ గుడి దగ్గర వార్లోపల్లి తిప్ప దగ్గర గుంతపల్లి తిప్ప దగ్గర బాకారపేట దగ్గర కాలనీలకు వివక్ష లేకుండా పూర్తి స్థాయిలో బిల్లులు మంజూరు చేసి నిర్మాణాలు పూర్తి పూర్తిచేయాలని వారన్నారు అదేవిదంగా గోపవరం మండలం సెంచురి ప్లే ఊడ్ పక్కన పెట్రోల్ బంక్ దగ్గర 15 ఎకరాలు ఉందని ఆ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా ఇందులో ప్రభుత్వ బోర్డు ఏర్పాటు చెయ్యాలని మా పార్టీ రాష్ట్ర కార్యదర్శి బంగారు రావు తో పాటు పార్టీ శ్రేణులతో ఆ స్థలాన్ని పరిశీలిస్తే తహసీల్దార్ త్రీభువన్ రెడ్డి కేసులు పెట్టడమే కాకుండా మండలంలో ఆక్రమిత భూముల లిస్ట్ జిల్లా కలెక్టర్ గారు అడిగితే , సెంచురీ దగ్గర వున్నా 1557 తన చంద్రశేఖర్ అధీనంలో ఉందని చూపించడం తమ తెలివి ఏమాత్రం ఉందొ అర్ధమవుద్ది అన్నారు అదే స్థలాన్ని 1బి అడంగల్ లో మా పేరు ఎక్కించి మాకు ఇస్తే మేము ఎన్టీఆర్ గృహాలకు దానా దత్తమ్ చేస్తామని అన్నారు అదే విదంగా శివాలయం దగ్గర దంపింగ్ యార్డ్ పక్కన 1112 సర్వే నెంబర్ 100 లాది ఎకరాలు భూమి ఉందని ఆ భూములలో బద్వేలు పట్టణంలో వున్న ౫ా లకు మనిషికి 5 సెంట్ల చొప్పున ఇవ్వడం వల్ల షెడ్లు వేసుకుని పందులను అక్కడే పెట్టుకుంటారు అని పందులు పట్టణంలో రోడ్ల అంబడి తిరగడం వలన 2 విలర్ లు సైకల్ పై వెళ్లే వాళ్లకు అడ్డం దూరి కాళ్ళు చేతులు విరిగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని వరన్నారు తక్షణమే =ఙూ గారు గోపవరం బద్వేల్ తహసీల్దార్ గారు కలుగ జేసుకుని 25 వ తేదీ లోపు సమస్యలు పరిష్కరించక పోతే ఆ 2 సర్వే నెంబర్ లలో 20 వేల మందితో భూపోరాటం నిర్వహిస్తామని వారు హెచ్చరిక చేసారు ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు జకంయ్య, ఏరియా నాయకులు కె బాబు, రామరాజు, జయరామరాజు, విజయరావు, చంద్రపాల్, నారాయణ, బాషా, దైవదానం, దండు, శ్రీను, గుర్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే ఉద్యమం రావాలి

### బిజెపి, ఎంఐఎం లు రాజకీయాలకు మత రంగును పులుముతున్నాయి.

### సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.




**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మార్చి 6 (ప్రజా జ్యోతి)** : భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ సమావేశం కామ్రేడ్ సి.సుబ్బరాయుడు అధ్యక్షతన జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి అంతర్జాతీయ జాతీయ రాజకీయ పరిస్థితులు సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ నేడు పశ్చిమ ఆసియా లోని ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ ఏకపక్షంగా దాడులు చేయడాని వివరిస్తూ... ఇరాన్ భూభాగంలోని హోర్ముజ్ జలసంధి ఆయిల్ రవాణాకు కీలక ప్రదేశంపై ఆధిపత్యం కోసం అమెరికా, ఇజ్రాయిల్ ఏకపక్షంగా అంతర్జాతీయ న్యాయ చట్టాలను ఉల్లంఘిస్తూ యుద్ధం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించలేక ప్రజలపై దాడి చేస్తున్న అమెరికా దుర్మార్గాలను ప్రపంచ ప్రజాఅనుకూల మేధావులందరూ ఖండించాలన్నారు. లాటిన్ అమెరికా దేశాలలో ప్రజా అనుకూల అభ్యుదయ, ప్రగతిశీల ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయని ఈ పరిణామం అమెరికా ఇజ్రాయిలుకు చంప దెబ్బ అన్నారు. ప్రపంచంలో ఓటమిపాలైన పెట్టుబడిదారీ వ్యవస్థ వందరెట్లు బలంతో తిరిగి నేడు దాడి చేస్తోందని ప్రపంచ ప్రజలందరూ , అభివృద్ధి చెందుతున్న దేశాలు అమెరికా సామ్రాజ్యవాదం పట్ల జాగృతితో ఉండాలన్నారు. కేంద్రంలోని బిజెపి భారతదేశ అలిగిన విదేశాంగ విధానం విడనాడి, పేద, అభివృద్ధి చెందుతున్న దేశాలపట్ల సానుకూల వైఖరిని విస్మరించి, సామ్రాజ్యవాద అనుకూల విదేశాంగ విధానం అనుసరిస్తోందని ఇది బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలకు అర్థం పడుతోందని విమర్శించారు. ఏ దేశంలోనైనా ప్రజల భాగస్వామ్యం మరింత పెరగడం ద్వారానే సోషలిస్టు వ్యవస్థల నిర్మించుకోవడం గాని, కాపాడుకోవడం గాని సాధ్యపడుతుంద అన్నారు.బిజెపి, ఎంఐఎం మతాలను రాజకీయాలకు ఉపయోగించుకుం టున్నాయని ఆరోపించారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వాలు, గ్రామీణ పేదరికాన్ని , ఆర్థిక అసమానతలను పెంచుతున్నాయని విమర్శించారు. ఈ.వీ.ఎంస్, వి.వి.పాడ్స్ పై వస్తున్న విమర్శలు ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడికి ఎన్నికల కమిషన్ బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఎస్.ఐ.ఆర్. ఎన్నికల ఫలితాలు తారుమారు చేసేందుకు చట్టబద్ధమైన ఓటర్లు లేకుండా చేసేందుకే బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా అమలు చేస్తుందని ఆరోపించారు.నేటి దేశంలో పేదల, అనగారిన వర్గాల ఓట్ల హక్కులను ఎస్.ఐ.ఆర్. తొలగించుకుంటూ పోతోందని ఇది దేశ రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి లౌకిక వ్యవస్థకు ఫెడరల్ వ్యవస్థకు పెద్ద విగాతంగా ప్రణయమిస్తుందని దేశంలో అంతర్గత శాంతి పద్ధతుల సమస్యను ముందుకు తెచ్చిపెడుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బద్వేలు పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు చాంద్ బాషా, పట్టణ కమిటీ సభ్యులు మోక్షమ్మ సుబ్బరాయుడు రాయప్ప, బద్వేల్ రూరల్ మండల కార్యదర్శి డి వెంకటేష్ అట్లూరు మండల కార్యదర్శి ఈ.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లాండ్‌పై భారత్ ఘన విజయం ఫైనల్‌కు చేరిన టీమ్ ఇండియాపై ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ ప్రశంసలు





**( పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి)** : ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్ 2026 సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌పై భారత జట్టు సాధించిన అద్భుత విజయంపై ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ (శాప్ ) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి హర్షం వ్యక్తం చేశారు.ముంబైలోని వాంఖేడే స్టేడియంలో జరిగిన ఈ ఉత్కంఠభరిత పోరులో భారత్ 7 పరుగుల తేడాతో విజయం సాధించి, సగర్వంగా ఫైనల్‌కు అర్హత సాధించడం పట్ల ఆమె జట్టును అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ...

**సమిష్టి కృషితోనే విజయం:** జట్టు సభ్యులందరి ఆత్మవిశ్వాసం, పట్టుదల మరియు సమిష్టి కృషి వల్లే ఈ ఘన విజయం సాధ్యమైందని ఆమె కొనియాడారు.

**యువతకు స్ఫూర్తి:** మైదానంలో ఆటగాళ్లు ప్రదర్శించిన ధైర్యం, క్రీడాస్ఫూర్తి దేశ ప్రజలందరినీ ఉత్సాహపరిచాయని, వారి నైపుణ్యం నేటి యువతకు గొప్ప ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

**దేశానికి గర్వకారణం:** కఠినమైన పోటీలోనూ వెనకడుగు వేయకుండా అద్భుత ప్రదర్శనతో ఫైనల్‌కు చేరడం ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు.

**ఫైనల్‌లో న్యూజిలాండ్‌తో పోరు -- 'ఆల్ ది బెస్ట్'**

?రాబోయే ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరగనున్న ఫైనల్ మ్యాచ్‌లో భారత్, న్యూజిలాండ్‌తో తలపడనుంది.ఈ నిర్ణయాత్మక పోరులోనూ టీమ్ ఇండియా మరింత ధైర్యంతో, సమన్వయంతో ఆడి ప్రపంచ కప్‌ను ముద్దాడాలని ఆమె ఆకాంక్షించారు.

"ఈ ఆదివారం జరిగే ఫైనల్‌లో మన త్రివర్ణ పతాకం గర్వంగా ఎగురవేయాలని, భారత్ ప్రపంచ విజేతగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను," అని జగదీశ్వరి గారు జట్టు సభ్యులందరికీ శుభాకాంక్షలు (ఆల్ ది బెస్ట్) తెలిపారు.?ప్రస్తుతం దేశమంతా భారత జట్టు విజయం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తోందని, ఇదే ఉత్సాహంతో ఫైనల్‌లోనూ గెలిచి దేశానికి క్రీడా గౌరవాన్ని తీసుకురావాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యార్థులచే జాతీయ జెండాతో ప్రతిజ్ఞ కార్యక్రమం






**ఆళ్లగడ్డ మార్చి 06 ప్రజా జ్యోతి న్యూస్** : మాదక ద్రవ్యాల వ్యతిరేక ఉద్యమంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా మార్చి 12వ తేదీన వైబ్రేట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే దండి మార్చ్ 2.0 విజయవంతం చేయడం సందర్భాన్ని పురస్కరించుకొని ఆళ్లగడ్డలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో 100 మీటర్ల జాతీయ జెండా తో విద్యార్థుల ర్యాలీ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆళ్లగడ్డ టౌన్ లోని ఆహ్వాన పత్రికను ఆళ్లగడ్డ మండలం తహసిల్దారు పి జ్యోతి రత్న కుమారి ఆళ్లగడ్డ టౌన్ సిఐ ఎం యుగంధర్ మరియు ఆళ్లగడ్డ మండలం ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ జాఫర్ సాదిక్ ను కలిసి ఇవ్వడం జరిగింది

# మహిళా దినోత్సవం నేపథ్యంలో పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమం

**బాపట్ల మార్చి 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్ మహిళా పోలీస్ అధికారులతో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖలో వినియోగించే ఆయుధాలు, బాంబ్ డిస్పోజల్ పరికరాలు, డ్రోన్లు, పోలీస్ డాగ్స్ తదితర ఆధునిక సాంకేతిక పరికరాల గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే క్లూస్ టీం నేరస్థల పరిశీలనలో ఆధారాలు ఎలా సేకరిస్తుందో, ఫింగర్ ప్రింట్స్ సేకరణ విధానాన్ని కూడా ప్రదర్శించారు.
వివిధ పాఠశాలలు, కళాశాలల నుండి వచ్చిన విద్యార్థినులతో పోలీస్ అధికారులు ముమేకమై మహిళల రక్షణకు పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లు --- చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, ఉమెన్ హెల్ప్‌లైన్ 181, పోలీస్ హెల్ప్‌లైన్ 112, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 --- గురించి అవగాహన కల్పించారు. సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్ మాట్లాడుతూ మహిళా సాధికారత వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్య క్రమాలు, సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బాపట్ల పట్టణంలోని పలు పాఠశాలలు, కళాశాలలకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్స్పెక్టర్ బి. నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మీకు కావాలంటే హంస వాయిస్ పత్రికకు కొంచెం ఇంకా క్లుప్తంగా (150--170 పదాల్లో) కూడా తయారు చేసి ఇవ్వగలను.




# కే.వి.కే.లో వ్యవసాయం--గ్రామీణ పరివర్తనపై పోస్ట్ బడ్జెట్ వెబినార్ ప్రత్యక్ష వీక్షణ

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ :** ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), ఊటుకూరు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 2026 బడ్జెట్‌లో వ్యవసాయం మరియు గ్రామీణ అభివృద్ధికి సంబంధించిన ముఖ్య అంశాలపై చర్చించేందుకు "వ్యవసాయం మరియు గ్రామీణ పరివర్తన" అనే అంశంపై పోస్ట్ బడ్జెట్ వెబినార్ ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమాన్ని రైతుల ప్రయోజనార్థం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే కార్యక్రమ సమన్వయకర్త డా. కె. అంకయ్య కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, వ్యవసాయ రంగ అభివృద్ధి వ్యూహాలు మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సంబంధించిన కార్యక్రమాలపై ఈ వెబినార్‌లో విస్తృతంగా చర్చ జరిగిందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం రైతులకు ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆన్‌లైన్ ద్వారా పాల్గొని ప్రత్యేక ప్రసంగం చేశారు. వ్యవసాయ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులు, డిజిటల్ వ్యవసాయం, మహిళల ఆధ్వర్యంలో గ్రామీణ వ్యాపారాలు, మత్స్య మరియు పశుసంవర్ధక రంగాల అభివృద్ధి, అగ్రోఫారెస్ట్రీ ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రభుత్వం చేపడుతున్న



చర్యలను వివరించారు. వెబినార్‌లో ముఖ్యంగా పశుసంవర్ధక విలువ శృంఖలలో ప్రైవేట్ పెట్టుబడులు, రిజర్వాయర్లు మరియు అమృత సరోవర్ల అభివృద్ధి ద్వారా మత్స్యరంగ బలోపేతం, కొబ్బరి ప్రోత్సాహక పథకం, జీడిపప్పు--కోకో అభివృద్ధి కార్యక్రమం (2030 నాటికి గ్లోబల్ బ్రాండ్ లక్ష్యం), అగ్రోఫారెస్ట్రీ ద్వారా చందనం మరియు అగర్వుడ్ ప్రోత్సాహం, ఆల్మండ్--వాల్‌నట్--చిల్గోజా పంటల అభివృద్ధి వ్యూహాలు, వ్యవసాయం కోసం ఎ ఐ ఆధారిత డిజిటల్ మౌలిక వసతులు (భారత్-విస్తార్), గ్రామీణ మహిళల వ్యాపారాల కోసం ఆమె మార్టింగ్ చేస్తుంది ಎಾನಜು-ಮೀಫೀಂ వంటి అంశాలపై చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ఆత్మ పథక సంచాలకులు డా. విజయలక్ష్మి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పిఎం కిసాన్. , ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పి ఎం ఎఫ్ బి వై , ప్రధాన మంత్రి కిసాన్ మాన్‌ధన్ యోజన పి ఎం కె ఎం వై వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని, రైతులు వీటి ప్రయోజనాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. నాగరాజ మాట్లాడుతూ రైతులు మట్టిపరీక్షలు చేయించుకొని భూసార పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువులు వినియోగించాలని సూచించారు. పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువులు ఉపయోగించడం ద్వారా భూమి, నీరు, వాతావరణాన్ని సంరక్షించవచ్చన్నారు. జిల్లా ప్రాజెక్ట్ అధికారి (ప్రకృతి వ్యవసాయం) యస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు ఖర్చులు తగ్గి భూసారం పెరుగుతుందని, దీని ద్వారా రైతులకు దీర్ఘకాలిక లాభాలు కలుగుతాయని తెలిపారు. ప్రభుత్వ పథకాలను గ్రామీణ స్థాయిలో విస్తృతంగా అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు డా. యస్. ప్రశాంతి, డా. టి. మహేష్ బాబు, డా. కె. సాయి మహేశ్వరి, డా. యస్. మానస, డా. ఐ. సురేష్ కుమార్ రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థినీలకు వివరించిన ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం

## - సైబర్ నేరాలు,పోక్సో చట్టం తదితర విషయాలపై అవగాహన



**కాకినాడ జిల్లా మార్చి 06( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం విద్యార్థినీలకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే మహిళల సామాజిక,ఆర్థిక, సాంస్కృతిక,రాజకీయ విజయాలను గుర్తించి గౌరవించే రోజు అని,లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం,మహిళా సాధికారతను చాటడం,మహిళల హక్కుల గురించి అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సై ఎస్ లక్ష్మికాంతం ప్రజలకు బాల బాలికల చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు,పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు,ముఖ్యంగా ఫోక్సో చట్టం గురించి వివరించారు. సైబర్ నేరాలు,ఆన్లైన్ మోసాలపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,స్టేషన్ సిబ్బంది గోవింద్

# తిరుపతమ్మ తల్లి తిరునాళ్లలో కోన రఘుపతి



**బాపట్ల మార్చి 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పట్టణంలోని మున్నంవారిపాలెం లో ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ గోపాలయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి తిరునాళ్ల కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఈ తిరునాళ్లలో మాజీ శాసనసభ ఉపసభాపతి, వైఎస్ఆర్‌సిపి బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న కోన రఘుపతిని ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు ఆత్మీయంగా స్వాగతించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ప్రాంగణంలో కొంతసేపు భక్తులతో కలిసి తిరునాళ్ల వేడుకలను వీక్షించారు. తిరునాళ్ల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ ప్రజలు సంప్రదాయ పద్ధతుల్లో తిరునాళ్లను నిర్వహిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పూలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ ప్రాంత ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామాల్లో నిర్వహించే ఇలాంటి ఆధ్యాత్మిక, సాంప్రదాయ కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించడానికి దోహదపడతాయని అన్నారు. తిరునాళ్ల సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# కర్రి సీతారత్నం పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి- ప్రత్తిపాడు వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు



**కాకినాడ జిల్లా మార్చి 06( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** కిర్లంపూడి మాజీ ఎంపీపీ,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరీ( గవర) సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు స్వర్గీయ కర్రి సూర్యనారాయణ మూర్తి, (దత్తుడు) సతీమణి సీతారత్నం మృతి ఆ కుటుంబానికి ఎంతో తీరని లోటని,ఆమె పవిత్ర ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రత్తిపాడు నియోజకవర్గంవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు కోరారు. కర్రి సీతారత్నం శుక్రవారం ఆకస్మిక మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే ముద్రగడ గిరిబాబు వారి నివాసానికి చేరుకుని సీతారత్నం భౌతికకాయానికి సందర్శించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుమారులు కర్రి సూరకుమార్, సూర్యప్రసాద్ తోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని,సానుభూతిని తెలియజేశారు. భగవంతుడు సీతారత్నం పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుకున్నారు.

# నూతనంగా నిర్మించిన లింగాల పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్.పీ!



**మార్చి 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ఇటీవల నూతనంగా నిర్మించిన లింగాల పోలీస్ స్టేషన్ ను శుక్రవారం జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ పరిశీలించి, పులివెందుల డి.ఎస్.పీ మురళి నాయక్ కు మరియు స్థానిక పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. పులివెందుల డి.ఎస్.పీ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్.పీ. లింగాల పోలీస్ స్టేషన్ లో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం పులివెందుల పట్టణంలోని సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయంలో సబ్ డివిజన్ లోని పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా విధులు నిర్వహించాలని , నేరాలు నిరోధించేందుకు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల ను నియంత్రించేందుకు తగిన చర్యలు చేపట్టాలని, వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో పులివెందుల ఎస్.డీ.పీ.ఓ మురళి నాయక్, సబ్ డివిజన్ లోని సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన కార్యక్రమం.



**చింతకొమ్మదిన్నె, ప్రజాజ్యోతి ప్రతినిధి శ్రీరాం :** రోడ్డు భద్రతపై వాహనదారుల్లో అవగాహన పెంచేందుకు సి.కె. దిన్నె సి.ఐ బాల మద్దిలేటి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఊటుకూరు సర్కిల్ వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలను వివరించారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు. మైనర్‌లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలిస్తామని హెచ్చరించారు. కంపెనీ ఫిట్టెడ్ సైలెన్సర్ల స్థానంలో అధిక శబ్దం వచ్చే ఇతర సైలెన్సర్లు అమర్చిన ద్విచక్ర వాహనాలను కూడా సీజ్ చేస్తామని తెలిపారు. యువత ఓవర్ స్పీడ్, ర్యాష్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ ఉపయోగించడం చాలా ప్రమాదకరమని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఒక కుటుంబం ఆర్థికంగా మరియు మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని, అలాంటి పరిస్థితి ఎవరికీ రాకూడదని అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని సి.ఐ బాల మద్దిలేటి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది కుటుంబాల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

## జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు మేరకు జిల్లా పోలీసు ఆసుపత్రిలో నిర్వహణ



**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 06) :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈరోజు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు ఆరోగ్య పరీక్షల శిబిరంను జిల్లా పోలీసు ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అనంతపురం కిమ్స్ సవేరా ఆసుపత్రి వారి సౌజన్యంతో చేపట్టారు. పోలీస్ సిబ్బంది తమ విధుల్లో నిత్యం బిజీగా ఉండడం వల్ల ఆరోగ్య పరీక్షలకు సమయం కేటాయించలేని పరిస్థితులు ఏర్పడుతుంటాయి. ఈ విషయాన్ని గుర్తించిన జిల్లా ఎస్పీ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరిరక్షణ కల్పించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో నిపుణులైన వైద్యుల బృందం పాల్గొని పురుషులు మరియు మహిళలకు విభిన్న రకాల క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. పురుషులకు ఎక్స్‌రే, పీఎస్ఏ (ప్రతీశీర్ఫ్వ ಾಜಾವಷಿಅಟಅಷಿ ాాత్అస్త్రవఅ), యూఎస్‌జీ (అల్ట్రాసౌండ్), సీబీసీ (జశీఎజూశ్రీవ్వ దీశ్రీశీశీ జశీబత్) వంటి పరీక్షలు నిర్వహించగా మహిళలకు మామోగ్రఫీ, పాప్ స్మియర్, సీబీసీ వంటి పరీక్షలు చేసి క్యాన్సర్ ప్రారంభ దశలోనే గుర్తించేలా వైద్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. అందుకే తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరమని సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి, ఆర్ ఐ మధు, ట్రాఫిక్ సీఐ వెంకటేష్ నాయక్....అలాగే అనంతపురం సవేరా ఆసుపత్రికి చెందిన రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ మహబూబ్ బాషా, జనరల్ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ ఆదిశేషు, ఏజీఎం ఇస్మాయిల్, మేనేజర్ హరీఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకొని పరీక్షలు చేయించుకున్నారు.

# నడవపల్లి -గేద్దనపల్లి పంచాయతీల తీరిన రోడ్డు సమస్య



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం ఎన్నో ఏళ్లుగా తీరని నడవపల్లి- గేద్దనపల్లి పంచాయతీల రోడ్డు సమస్య కూటమి ప్రభుత్వం తీరుస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు అద్వానంగామారడంతో గత 20 ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని,రోడ్డు ఆధునికరించడంతో కష్టాలు తిరపోతునయని ఆనంద వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో రూ. 96 లక్షల ఉపాధి హామీ నిధులతో రోడ్డు నిర్మాణం చెప్పటగా పనులు వేగవంతంగా కొనసాగుతున్నయి

# సిడిపివో పద్మావతి ఆదేశాలతో అంగన్వాడీ సిబ్బందికి వైద్య పరీక్షలు



**కాకినాడ జిల్లా మార్చి 06( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ప్రత్తిపాడు మండలం రాచపల్లి, పెద్దిపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ సిబ్బందికి ప్రత్తిపాడు ప్రాజెక్ట్ సిడిపివో పద్మావతి ఆదేశాలతో రాచపల్లి, పెద్దిపాలెం మెడికల్ ఆఫీసర్లు ఉషశ్రీ,యస్వశ్రీల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేసారు. అలాగే గర్భిణీ స్త్రీలకు మాతృత్వంపై,ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం గురించి అవగాహన కల్పించారు. ఈ అంగన్వాడీ సూపర్వైజర్లు చక్రవేణి, మంగారత్నం,అంగన్వాడి సిబ్బంది,మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బాపట్లలో ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**బాపట్ల మార్చి 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల నియోజకవర్గంలో ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం బాపట్ల పట్టణంలోని నరాలశెట్టి వారి పాలెం ప్రాంతంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు ఉద్యమి సభ్యత్వ ప్రాముఖ్యతను వివరించి, ఎక్కువ సంఖ్యలో ప్రజలు సభ్యత్వం నమోదు చేసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్, బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, ఊస మాధవి, అకిశెట్టి నాగమల్లేశ్వరి, బాపట్ల పోలేరమ్మ తల్లి దేవస్థానం ముఖ్య కార్యదర్శి రాగం శివరాం ప్రసాద్,నరాలశెట్టి శేఖర్, గోపవరపు భాను ప్రకాష్, పెదమల్లు సూరిబాబు, జొన్నకూటి బుజ్జిబాబు, కదింశెట్టి మణికంఠ, నరాలశెట్టి కృష్ణమూర్తి, జిడుగు రాజేష్, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గానికి చెందిన సాదక్ (క్రియాశీలక వాలంటీర్లు), జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## పోరుమామిళ్లలో కోడి పందెం శిబిరంపై పోలీసుల దాడి

**పోరుమామిళ్ల అర్బన్ మార్చి 6(ప్రజా జ్యోతి ప్రతినిధి) :** పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ.హనుమంతు గారికి రాబడిన సమాచారం మేరకు తన సిబ్బంది తోటి 05.03.2026 వ తేది సాయంత్రం పోరుమామిళ్ల మండలం వెంకటరామపురం గ్రామానికి పడమర వైపున గల కంపచెట్ల వద్ద కోడి పందెం ఆడుతున్న ముగ్గురి జూదగాళ్లను (ఇంకా కొంతమంది పారిపోయినారు) పట్టుకొని వారి వద్ద నుండి =ం.4,500/- నగదు మరియు ఒక కోడి పుంజును స్వాధీన పరుచుకొని వారందరి పై కేసు నమోదు చేయడమైనది.

## గడ్డివాములు దగ్ధం





**హోళగుంద, మార్చ్ 6,ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కన మండల కేంద్రానికి చెందిన రైతు రామచంద్ర యొక్క రెండు గడ్డివాములు ప్రమాదవశాత్తు దగ్ధమయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు 11 ఎకరాల వరి గడ్డి, 9 ఎకరాల మొక్కజొన్న సొప్ప దాదాపు 80 వేల రూపాయలు వెచ్చించి గడ్డివాములు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో రెండు గడ్డివాములు కాలి బూడిదయ్యాయి. ఆలూరు ఫైర్ స్టేషన్ సిబ్బందికి సమాచారం అందించిన ఫైర్ ఇంజన్ రాకపోవడంతో గడ్డివాములు మొత్తం అగ్నికి ఆహుతి అయ్యాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 80 వేల రూపాయలు నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

## కత్తిపూడి గ్రామంలో పర్యటించిన ముద్రగడ గిరి



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్ :** ఈరోజు కత్తిపూడిలో వాసంశెట్టి బుజ్జి నూతన గృహప్రవేశ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ముద్రగడ గిరిబాబు పాల్గొని, నూతన గృహంలో అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకవరం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల శ్రీనివాస్ యాదవ్ ,స్థానిక నాయకులు, కార్యకర్తలు, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు

## తాడి వారి వివాహ వేడుక లో పాల్గొన్న మురళిరాజు



**కాకినాడ జి ల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్ :**డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం జ=జ ఫంక్షన్ హాల్ జరు గుచున్న తాడి భాస్కర్ రెడ్డి గారి కుమార్తె విహారిక వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించి వారిని దీవించారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఢ నరసాపురం పార్లమెంటు పరిశీలకులుఢ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు శ్రీ ముదునూరి సీతారామరాజు ఈ కార్యక్రమంలో దాడి పుత్తయ్య ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కొత్తపల్లె రైతు సేవా కేంద్రం లో పోస్టు బడ్జెట్ వెబినార్

కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ మరియు గ్రామీణ మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో పోస్ట్ బడ్జెట్ వెబినార్ సమావేశం.

భారత దేశం 2030 నాటికి వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి రంగంలో ప్రపంచంలో అగ్ర గామిగా నిలబెట్టేందుకే పోస్ట్ బడ్జెట్ వెబినార్ సమావేశాలు – మండల వ్యవసాయ అధికారి క్రిష్టారెడ్డి



**మార్చి 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ముద్దనూరు మండలంలోని కొత్తపల్లె గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రంలో పోస్ట్ బడ్జెట్ వెబినార్ కు సంబంధించి ప్రధానమంత్రి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు సమావేశం ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ ప్రధాన మంత్రి పోస్ట్ బడ్జెట్ వెబినార్ కు సంబంధించి ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని లైవ్ ద్వారా రైతు సోదరులు మరియు అధికారులు వీక్షించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ 2030 నాటికి భారత దేశంలో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో గ్లోబల్ మార్కెట్లో గట్టి పోటీని తట్టుకొని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబడేలా భారత దేశమును వ్యవసాయ రంగం, గ్రామీణ ప్రాంతాలను తీర్చిదిద్దేలా పోస్ట్ బడ్జెట్ వెబినార్ సమావేశాలను ఏర్పాటు చేసి ఆయా రంగాల్లో ముందంజలో ఉండేలా అవగాహణ కల్పించడం జరుగు తుందన్నారు. భారత దేశం లో వ్యవసాయ రంగం,పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ,కోకో పరిశ్రమ, ఆల్మండ్స్,బాదం,జీడి పప్పు వంటి తోటల పెంపకం పైన సాగులో అవగాహన కల్పించి సాగుకు ప్రోత్సాహకాలు అందించే విధంగా పోస్ట్ బడ్జెట్ వెబినార్ కార్యక్రమాలను కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణ మంత్రిత్వశాఖ తరుపున అన్ని విధాలా సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు నూతన ఒరవడి పద్ధతుల పైన అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న మహిళలకు కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసి స్వయం ఉపాధి పనులను కల్పించి వారి లో ఉన్న ఔన్నత్యంను వెలికి తీసి సంపద సృష్టించేలా మహిళలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బిటియం ఐ.రవి కుమార్ రెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల పాటు పోస్ట్ బడ్జెట్ వెబినార్ సమావేశాలు జరుగుతాయన్నారు. రైతులు స్వతహాగా పాల్గొని పోస్ట్ బడ్జెట్ వెబినార్ పైన మంచి అవగాహన పొందాలన్నారు. రాబోయే రోజుల్లో భారత్ లో పండించే అన్ని రకాల పంటలు ప్రపంచ దేశాలతో పోటీపడి 2030 నాటికి అగ్రగామిగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రొండా అరుణమ్మ, కూటమి నాయకుడు మోహన్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఐ.సుచరిత,ఆత్మ ఏటీఎం తరుణ్ చంద్రా రెడ్డి, గ్రామ రైతులు ఆర్.శివ శంకర రెడ్డి,మోహన్ రెడ్డి,వెంకట రామిరెడ్డి, రమణారెడ్డి,ప్యాక్స్ సిబ్బంది మరియు ఆయా రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐ లోకేష్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, మండల డీలర్లు..

**కంబదూరు మార్చి 6(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కంబదూరు ఎస్ఐ లోకేష్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక పోలీస్ స్టేషన్ లో శుక్రవారం మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ ఆధ్వర్యంలో ఎస్ఐ లోకేష్ కు శాలువ కప్పి ,పూలమాల వేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. లోకేష్ కుమార్ మండల ఎస్ఐ గా పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి క్రైమ్ కేసు ల సంఖ్య పూర్తి స్థాయిలో తగ్గుముఖం పట్టి ,మండల ప్రజలు శాంతియుత వాతావరణంలో జీవనాన్ని గడపడం చాలా సంతోషకరంగా ఉందని పలువురు కొనియాడారు. మండలంలో చట్ట విరుద్ధ కార్యకలాపాలు కొనసాగిస్తున్న వారి ఆటలు అణిచి వేయడానికోసం సిబ్బంది సహకారంతో చర్యలు తీసుకుని ఉక్కుపాదం మోపి అనతి కాలంలోనే ప్రజాధరణ పొందిన ఎస్ఐ గా కంబదూరు రావడం చాలా అదృష్టం అని ఒకరి కొకరు చర్చించుకోవడం గర్వించదగ్గ విషయం. సమస్య పరిష్కారం కోసం స్టేషన్ మెట్లు ఎక్కిన పిర్యాదుదారులకు ,ఒక మిత్రుడు గా మెలుగుతూ,సమస్యను క్షుణ్ణంగా విని పరిష్కర్తగా ఎస్ఐ లోకేష్ ఉండటం వల్ల రాజకీయాలకతీతంగా, వర్గాల ప్రమేయం లేకుండా ఎవరంతకు వారు స్వచ్ఛందంగా వచ్చి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఘటన ఈ మండలం లో చాలా అరుదు అని చెప్పకనే చెప్పవచ్చు. ఏది ఏమైనా ఈ ఎస్ఐ మరింత ఉన్నత పదవుల స్థాయికి ఎదిగాలని కోరుకుంటూ, ఏ స్థాయి లో ఉన్న సరే కంబదూరు మండల అభివృద్ధి కోసం తన వంతు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాత్ర వహించి చేదోడువాదోడుగా నిలవాలని మండల ప్రజలు ఈ సందర్భంగా ఎస్ఐ లోకేష్ కు కోరుకున్నారు.





## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి వైభవంగా వడిబియ్యం సమర్పించిన ఆర్యవైశ్యులు..

**చాగలమర్రి , మార్చి 06(ప్రజాజ్యోతి న్యూస్);**
మండల కేంద్రమైన చాగలమర్రిలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో ప్రతి శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు జరిపి ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యములో వడిబియ్యం సమర్పిస్తారు. ఆలయ పూజారి పుల్లేటికుర్తి రాధాకృష్ణ ఆధ్వర్యములో అమ్మవారికి విశేష పూజలు జరిపి దశధీప హారతులు ఇచ్చారు. ఉభయదారులుగా యాగంటి సుబ్రమణ్యం ధర్మపత్ని సుహాసిని , కుమారుడు జశ్వంత్, కుమార్తె భవిత పాల్గొన్నారు. మహిళల ఆధ్వర్యములో అమ్మవారి యందు లలిత సహస్రనామ స్తోత్రాలు పఠించారు. అమ్మవారి రథాన్ని ఆలయం చుట్టూ తిప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు , ప్రధాన కార్యదర్శి రామకృష్ణ వరప్రసాద్ , కమిటీ సభ్యులు , పాల్గొన్నారు.





## పాత పట్టిసీమలో జనసేన సభ్యత్వం నమోదు

– కరిబండి రాజు



**( పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి ) :** పోలవరం నియోజకవర్గం, పాత పట్టిసీమ గ్రామంలో జనసేన పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం శుక్రవారం ఉత్సాహంగా సాగింది. స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాల మేరకు జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు కరిబండి రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

**?రూ. 400 చొప్పున 40 సభ్యత్వాలు :** ఈ సందర్భంగా కరిబండి రాజు మాట్లాడుతూ, పాత పట్టిసీమ గ్రామంలో జనసేన పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు. మొత్తం 40 మంది సభ్యత్వాలను రూ. 400 చొప్పున నమోదు చేయడం జరిగింది. జనసేన పార్టీ భావజాలం, పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తూ సభ్యత్వం నమోదు చేస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రధాన కార్యదర్శి కాకి అయ్యప్ప, ఒనిమిరెడ్డి సీతయ్య, పందిటి ర్యాంకి, లోవిశెట్టి వీరబాబు, కాకుమాళ్ళ మణికంఠ సతీష్ లతో పాటు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ బలోపేతం కోసం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు తెలిపారు.

**పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాల మేరకు. :**పోలవరం నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చురుగ్గా పని చేస్తున్నారు. అతని ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జనసేన పార్టీ ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే బాలరాజు తెలిపారు.

## శ్మాశానాలు చూపకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం

గుంతకల్లు జీపు యాత్రలో సాకే హరి



**గుంతకల్లు మార్చి 6 (ప్రజా జ్యోతి):** హైటెక్ కంప్యూటర్ కాలమని కాలం వెల్లదీస్తున్నామే తప్ప దళితులకు శ్మాశానాలు ఏర్పాటు చేయలేకపోవడం విడ్డూరమని ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండిపడ్డారు. శుక్రవారం గుంతకల్లు పట్టణంలోకి శ్మాశాన సాధన జీపు యాత్ర చేరుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాల వేసిన అనంతరం సాకే హరి విలేకరులతో మాట్లాడారు. సామాజిక సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందామని గొప్పలు చెప్పుకునే పాలకులు దళిత,గిరిజనులు చనిపోతే పూడ్చడానికి ఆరడుగుల స్థలం చూపు లేకపోవడం విడ్డూరమన్నారు. చనిపోయిన ప్రతిసారి శవాలను ఇళ్ళ ముందు ఉంచుకొని ఎక్కడ అంతక్రియలు చేయాలో దిక్కుతోచని స్థితిలో బాధపడిన సందర్భాలు అనేకమన్నారు. శ్మాశానాలు చూపాలని అధికారులు నాయకులు చుట్టూ ఏళ్ల తరబడి తిరిగిన ప్రయోజనం లేకపోయిందని చివరకు శవాలతోనే రహదారులు కార్యాలయాల్లో ముందు ధర్నాలు చేపట్టామన్నారు. కులవివక్షత,అంటరానితనం,బానిసత్వము నేటికీ కొనసాగింపులో భాగంగానే తీవ్ర అన్యాయం జరుగుతోందని వాపోయారు. ప్రతి గ్రామంలోనూ శ్మాశాన వాటికలకు హద్దులు ఏర్పాటు చేసి అన్ లైన్ నమోదు చేసి ప్రహరి నిర్మించి కనీస వసతులు కల్పించి శ్మాశానాలు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్మాశాన వాటికల సమస్యలపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జీపు యాత్రకు మద్దతుగా ఐ ఎఫ్ టి యూ జిలాన్,రామ్ దాసు, నెట్టికంటప్ప,నాగన్న,గోపాల్ ప్రదీప్,భాష, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహాప్రభో రోడ్డు వేసి పుణ్యం కట్టుకోండి



**రామాపురం మార్చి 06 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలోని నీలకంటరావుపేట పంచాయతీ పరిధిలోని కర్నూల్ చిత్తూర్ 40వ జాతీయ రహదారి నుండి నీలకంఠరావుపేటకు నుంచి గాండ్ల పల్లెకు వెళ్లే రోడ్డు మరమ్మత్తులను వెంటనే చేబట్టాలని శుక్రవారం ఆ గ్రామ ప్రజలు రోడ్డుపై బైఠాయించి కోరారు, ఈరోడ్డు నుండి గతంలో ఈ రోడ్డు గత పది సంవత్సరాలుగా మరుమతులకు నోస్కోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుపై వెళ్లాలన్నా మూడు గ్రామాల ప్రజలు ఇదే రూట్ లో వెళ్లాలి. 3 గ్రామపంచాయతి ప్రజలు రామాపురానికి మండల కేంద్రానికి వెళ్లాలన్న ఈ రోడ్డుపైనే రాకపోకలు . సాగిస్తున్నారు. ప్రస్తుతం రోడ్డు ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా ఆగిపోవడంతో ఇదే అదునుగా కంకర మిషన్ నుండి కంకర తీసుకెళ్లే భారీ వాహనాలు యదేచ్ఛగా వెళుతున్నాయి, భారీ వాహనాలు వెళ్లడం వలన లేచే దుమ్ము, ధూళి వలన అనేక ఆరోగ్య సమస్యలు తలెతుతున్నాయి, ఇల్లులన్నీ దుమ్ము, ధూళితో నిండిపోయి, ఆహార పదార్థలన్ని తినలేని పరుస్థితికి వచ్చేసిందనీ గ్రామస్తులు వాపోతున్నారు, కనుక అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకొని రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వారు కోరారు .

## భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రైతుల సమస్యలు తెలుసుకున్న

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి



**అన్నమయ్య జిల్లా మార్చి 06 ప్రజా జ్యోతి :** ఈ మధ్యకాలంలో జరిగిన జిల్లాల యువజన సందర్భంగా చిత్తూరు జిల్లాలో ఉండబడినటువంటి పుంగనూరు నియోజకవర్గంలో పుంగనూరు చౌడేపల్లి సోమల సదం మండలాలను అన్నమయ్య జిల్లాలో ప్రవేశపెట్టారు ఇందుకుగాను ఈరోజు భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సంబంధించిన బడిన ప్రజా సంఘాలు పార్టీ అందరూ పోయి పుంగనూరులో ఈరోజు సమావేశాలు పెట్టి ఆ నాలుగు మండలాల్లో ఉండబడిన మా కార్యకర్తలను అందర్నీ ఆహ్వానించుకున్నాడం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలను గురించి అక్కడ లోకల్ గా ఉండబడినటువంటి కార్యకర్తలందరిని రైతులను అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏది ఏమైనప్పటికైనా రైతులు ఏ పని చేసినా కూడా రైతు పెట్టిన పంట చేతికి రాక గిట్టుబాటు ధర లేక సతమతమవుతున్న అయితే మనము రైతులము రైతు సంఘాలతో కలుపుకొని మనకు రావలసిన సహాయసహారాలన్నీ మనకు వచ్చే విధంగా అధికారులతోనైనా ప్రభుత్వాలతోనైనా చర్చించి మనము మన డిమాండ్లను వాళ్లకు తెలియజేసి మనకు చేసే విధంగా మనము చేయాల్సిన అవసరం ఎంతయిందో ఉందని రైతులకు ఎన్నంటుండి రైతులకు న్యాయం చేసే విధంగా మనము పోరాడతామని ఈ సమావేశంలో ఆయన అన్నారు.

## మహిళల భద్రతలో సమాజం పాత్ర కీలకం

కలెక్టర్ నిశాంత్ కుమార్



**మదనపల్లె మార్చి 06 ప్రజా జ్యోతి :** మదనపల్లిలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్ పాల్గొన్నారు. మహిళలపై నేరాలను మొదటి దశలోనే అరికట్టాలని, ఇందుకోసం ప్రజలు పోలీసులకు, శక్తి టీంలకు సహకరించాలని కలెక్టర్ కోరారు. 16 నుండి 22 ఏళ్ల వయస్సు జీవితానికి కీలకమని, ఈ ఆరేళ్లు కష్టపడితే 60 ఏళ్లు సుఖంగా ఉండవచ్చని యువతకు సూచించారు. సోషల్ మీడియా మాయలో పడకుండా, అపరిచితులకు 'నో' చెప్పడం అలవాటు చేసుకోవాలని ఎస్పీ హితవు పలికారు. వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' లఘు చిత్రాన్ని ప్రదర్శించారు.

## మహిళపై బస్సు కండక్టర్ దురుసు ప్రవర్తన

-- చర్యలకు డిమాండ్



**రాయచోటి మార్చి 06 ప్రజా జ్యోతి :** రాయచోటి లోని బంగ్లా దగ్గర ఆర్టీసీ (ఇూ0402383) బస్సు కండక్టర్ ఒకరు మహిళా ప్రయాణికురాలి పట్ల అత్యంత దురుసుగా ప్రవర్తించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. బస్సు నిలపమని ఆమె అడగక మాట మాట పెరిగి కండక్టర్ సదరు మహిళను అసభ్య పదజాలంతో దూషించిన్నారు.ప్రజా రవాణాలో మహిళల భద్రత, గౌరవం ముఖ్యం అని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సదరు కండక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని తోటి ప్రయాణికులు, స్థానికులు డిపో అధికారులను కోరుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి బాధ్యుడిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# కంబదూరు మండల పోలీస్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు.

ట్రైనింగ్ ఐపీఎస్ అశ్విన్,డిఎస్పి రవిబాబు చేతుల మీదుగా ప్రారంభం.

మల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.

ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పోలీసులకు ఘన సన్మానాలు.









**కంబదూరు మండలం : మార్చి 6,(ప్రజా జ్యోతి).రిపోర్టర్ ఖాన్.:** నేడు కంబదూరు మండలంలో కొలువై ఉన్న అతి పురాతన దేవాలయం అయిన కమల మల్లేశ్వర స్వామి ఆలయాన్ని మరియు పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ట్రైనింగ్ లో భాగంగా,ట్రైనింగ్ ఐపిఎస్ అధికారి అశ్విన్,కళ్యాణదుర్గం డీఎస్పీ.రవిబాబు,సీఐ. నీలకంఠేశ్వర్ సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా లా అండ్ ఆర్డర్ కు సంబంధించిన పలు కేసులను ట్రైనింగ్ లో భాగంగా డిఎస్పి,సీఐ సమక్షంలో మండల ఎస్ఐ. లోకేష్ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రౌడీ షీటర్లకు లాండ్ ఆర్డర్ పోలీసులు చట్టాలపై వారికి వివరిస్తూ,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చట్టాలను ఉల్లంఘిస్తారని వారికి సూచించారు. అంగన్వాడి కార్యకర్తలను పలు సమస్యలపై ట్రైనింగ్ ఐపీఎస్ అధికారి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిఎస్పి రవిబాబు మాట్లాడుతూ,ట్రైనింగ్ ఐపీఎస్ అధికారి అశ్విన్ ట్రైనింగ్ లో భాగంగా కంబ దూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించి పలు కేసులు విషయాలలో ట్రైనింగ్ లో భాగంగా అడిగి తెలుసుకున్నారని,రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ద్వారా సక్రమార్గంలో పెట్టాలని,అఘాయిత్యాలకు పాల్పడకుండా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారనైనా ఉపేక్షించకూడదని డిఎస్పి పేర్కొన్నారు.కంబదూరు ఎస్ఐ. లోకేష్ పనితీరుపై ఐపీఎస్.ట్రైనింగ్ అధికారి అశ్విన్ అభినందించారు.ఈ క్రమంలో ముఖ్యంగా పోలీస్ స్టేషన్ నందు వేసవి సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో ట్రైనింగ్ ఐపీఎస్.అశ్విన్ సమక్షంలో మరియు డిఎస్పీ.రవిబాబు, సీఐ. నీలకంటేశ్వర్,మండల ఎస్ఐ.లోకేష్ పాల్గొని చలివెంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఐపీఎస్ అధికారి అయిన అశ్విన్ గారిని దుషాలువాలతో, పూలమాలలు వేసి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరుణం రామ్మోహన్ చౌదరి, మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు, ఎర్రి స్వామి, మాజీ ఉపసర్పంచ్ షఫీ, సింగల్ విండో అధ్యక్షులు పి బాబయ్య,తదితర టిడిపి నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది.అదే విధంగా మండల కేంద్రములోని చోళ రాజుల కాలంలో నిర్మించబడిన కమల మల్లేశ్వర స్వామి ఆలయాన్ని ట్రైనింగ్ ఐపిఎస్.అశ్విన్,డిఎస్పీ రవిబాబు,సీఐ. నీలకంటేశ్వర్,ఎస్ఐ.లోకేష్ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ట్రైనింగ్ ఐపీఎస్.అశ్విన్ గారికి ఆలయ కమిటీ సభ్యులు ఘన సన్మానం చేయడం జరిగింది.అనంతరం పురాతన ఆలయం యొక్క గొప్పతనం గురించి,ఆలయ ప్రాంగణంలో గతంలో గుప్త నిధులు కోసం ఎవరైనా పాల్పడ్డారా,మరియు ఆలయంలో సీసీ కెమెరాల నైపుణ్యాన్ని పరిశీలిస్తూ,దేవాలయం చుట్టూ ప్రక్కల ఎలాంటి మద్యం తదితర అసాంఘిక కార్యకలాపాలు చేపడితే,పోలీసులు దృష్టికి తీసుకురావాలని ఆలయ కమిటీ సభ్యులకు ట్రైనింగ్ ఐపీఎస్ అధికారి.అశ్విన్ విజ్ఞాప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొనడం జరిగింది.

## కస్తూర్బా.డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ చిత్తు విజయ ప్రతాపరెడ్డి.





**రామాపురం మార్చి 06 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రామాపురం మండల పరిధిలోని కస్తూర్బా బాలికల పాఠశాలను డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ చిత్తు విజయ ప్రతాపరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వంటగదిలను స్టోర్ రూములను అనంతరం గురుకుల పాఠశాలలో భోజనాన్ని కూరలను ఆయన పరిశీలించారు. పిల్లలకు మెనూపకారంగా భోజనాన్ని అందించాలని ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు ఇవ్వవలసిన ఎగ్గు చాలా చిన్న సైజులో ఉన్నదని కనీసం 55 గ్రాములు పైనే ఉండాలనీ కస్తూర్బా ప్రిన్సిపాల్ పుష్పలత కు సూచించారు.అలాగే గుడ్డు కాంట్రాక్టర్ కూడా ఆయన ఫోన్ చేసి వివరించారు. కస్తూర్బా స్కూల్లో విద్యార్థినిలు చెప్పిన ప్రకారంగా పొంగల్ బదులు టమోటా వెజిటేబుల్ రైస్ ను మార్చుమని ఉపాధ్యాయులకు చెప్పారు అలాగే గురుకుల పాఠశాలలో కూడా. ఉప్మా బదులు ఎగ్ రైస్ ను మార్చాలని విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకుపోగా విద్యార్థులు చెప్పిన ప్రకారంగానే ఉప్మా బదులు ఎగ్ రైస్ ను మెనూలో పెట్టాలని ఉపాధ్యాయులతో ప్రిన్సిపాల్ కు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించా లన్నారు. కస్తూరిబా స్కూల్. డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠ శాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులతో ఆయన మాట్లాడారు. రాబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు తేవాలని ప్రభుత్వం మీ పాఠశాలకు ఎంతో డబ్బులు ఖర్చు చేస్తుందని అన్నారు. విద్యాబోధన ఎట్లున్నది ఉపాధ్యా యులు అందరూ ఉన్నారా అనే విషయంపై ఆయన ఆరా తీశారు. విద్యార్థులు దీని సమాధానం ఇస్తూ ఉపాధ్యాయులు అన్ని క్లాసులకు సంబంధించిన ఉన్నారు ఇబ్బంది లేదు అన్ని విద్యార్థులు ఆయనకు తెలియజేశారు. గురుకుల పాఠశాలలో తాగునీటి కొరత కొద్దిగా ఉందని ఆయన దృష్టికి విద్యార్థులు ప్రిన్సిపాల్ సిబ్బంది ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై అధికారులతో మాట్లాడి చేస్తామన్నారు.ఆయన మెనూపకారంగా భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ఈ ఈయన వెంట ఎస్ డి టి వెంకట్ రెడ్డి. తాసిల్దార్ వెంకటేశులు. జిల్లా ఉన్నతాధికారులు సూపర్వైజర్లు ఉపాధ్యాయులు పుష్పలత రామకృష్ణ ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లూరమ్మతల్లీ ప్రజలందరినీ చల్లంగా చూడు తల్లీ

మల్లూరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**చిన్నమండెం మార్చి 06 ప్రజా జ్యోతి :** మల్లూరమ్మతల్లీ ప్రజలందరినీ చల్లంగా చూడు తల్లీ అంటూ వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ప్రార్థించారు. మలూరమ్మ తల్లిని శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకుస్థానిక నాయకులుఆత్మీయ స్వాగతం పలికి వారి చేత పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలు అందచేసి దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జాతరలు తెలుగు సంస్కృతికి ప్రతీకలుగానిలుస్తున్నాయన్నారు. వైభవంగా మల్లూరమ్మ తిరుణాల జరగడం హర్షణీయమన్నారు మల్లూరమ్మ ఆలయ అభివృద్ధిలో శ్రీకాంత్ రెడ్డి చేసిన కృషి అభినందనీయంమల్లూరమ్మ తల్లి ఆలయానికి గత జగన్ ప్రభుత్వంలో రూ 98 లక్షల సిజిఎఫ్ నిధులును మంజూరు చేయించి, ఆలయ అభివృద్ధి కి ఎంతో సహకరించారంటూ స్థానిక ప్రజలు గుర్తుకు చేసుకుని శ్రీకాంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలాగే చిన్నమండెం మండలంలో ఎంతో చరిత్రకలిగిన మండెం లక్ష్మీ నరసింహా స్వామి ఆలయానికి రూ 1.50 కోట్ల మంజూరు ,మల్లూరు కొత్తపల్లెలో రూ 50 లక్షలతో కోదండ రామాలయ అభివృద్ధిని చేశారని వారు గుర్తు చేశారు. తేనీటి విందులలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి కొత్తపల్లె లో సర్పంచ్ భూంసాని అంజలి లక్ష్మిరెడ్డి, నాయకులు దేవేంద్ర ల నివాసాలలో ఏర్పాటు చేసిన తేనీటి విందులలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు బాబు రెడ్డి,విశ్రాంత డిప్యూటీ తహశీల్దార్ తిమ్మారెడ్డి, సర్పంచ్ భూంసాని అంజలి లక్ష్మిరెడ్డి ,ఎంపిటీసి శ్యామ్, మాజీ సర్పంచ్ చక్రపాణి రెడ్డి,సర్పంచ్ ముసల్ రెడ్డి, మండల జె సి ఎస్ కన్వీనర్ చుక్కా అంజనప్ప, కురబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రమణ, చంద్రారెడ్డి, మహేశ్వర రెడ్డి,దేవేంద్ర రెడ్డి, రమణా రెడ్డి, బయ్యారెడ్డి, పుల్లమ నాయుడు,శివారెడ్డి, కృష్ణారెడ్డి,గురుదేవ, కిరణ్, రెడ్డెప్ప రెడ్డి, ధనుష్ కుమార్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గఫార్, అంజన్ కుమార్, శ్రీరాములు, కిరణ్, రామ్మోహన్,నాగార్జున, పెద్ద రెడ్డెప్ప రెడ్డి, పెద్ద రెడ్డెయ్య,చిన్న రెడ్డెయ్య, వెంకటేసు,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటిలో వసుంధర అవతార్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి, మార్చి 06 ప్రజా జ్యోతి :** రాయచోటి పట్టణంలోని గాలివీడు రోడ్డు, =ఖ స్విమ్మింగ్ పూల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన "వసుంధర అవతార్ ఎగ్జిబిషన్" శుక్రవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమైంది. రాజంపేట పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు టీటీడీ మాజీ బోర్డు సభ్యులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి ఈ ప్రదర్శనను అధికారికంగా ప్రారంభించారు.ఎగ్జిబిషన్ యజమాని మల్లికార్జున గారి ఆహ్వానం మేరకు విచ్చేసిన ప్రసాద్ బాబు గారు, ఎగ్జిబిషన్ లోని వివిధ స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. రాయచోటి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఇటువంటి వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని, వ్యాపారపరంగా నిర్వాహకులు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి, వాకా వాసు, బండకింద మనోహర్, ప్రవీణ్, సురేష్, అశోక్, నాగ చైతన్య, రాహుల్,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు,



కార్యకర్తలు మరియు నిర్వాహక బృందం పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,